జాగ్రత్త ముందుకు చూడండి!

భీకరాకు గాని ప్రాణినిధ్యానికి గాని **ట్రాపికల్** యిన్సూరెన్సు కంపెనీలో సంప్రదించండి.

ముఖ్యమైన యీ పరిశ్రమలోనికి మీరు మీ పెట్టుబడి పెడుతున్నారు. కాబట్టి మీ ప్రమేయం కలిగి వుండాలి. మీ పరిచయస్థులు, బంధువులు, బాలురు, కుటుంబీకులు మొదలైన వారిని మీ పక్షాన చేరేటట్లు చేయండి. 1943లో ఏర్పాటైన వ్యాపారము సు. 91,99,125.

కంపెనీ వ్యాపారంలో పెట్టిన పెట్టుబడి కార్యక్రమం నష్టపరిచింది. రాష్ట్ర వ్యాపారం న్యాయంగా మీరు పెట్టిన 5 శాతం మీద వడ్డీ చెల్లించడం నియమంగా పెట్టుకున్నాము. అందువల్ల, గడువు రెండవ సంవత్సరంలో యీ పరిశ్రమలోకి అర్హులైన ఉద్యోగులను మరియు అర్హులైన వారిని, వివిధ వ్యాపారాలలో అనుభవం కలిగియున్నవారిని ఎంపికచేయుటకు కోరుచున్నాము. 1. రాజమండ్రి 2. కాకినాడ 3. కోయంబత్తూరు 4. సేలం 5. మద్రాసు నుండి.

ఎల్. సి. నీలకంఠన్, గోపాలకృష్ణరోడు, త్యాగరాయనగరు, మద్రాసు.

Reg. No. 1118. విడిపత్రిక అణాన్నర.

ఆంధ్రపత్రిక

315952 Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. FRIDAY, 25-2-1944 No. 274

అరుంధతీ అనసూయుల బోలిన మహనీయ వీరి స్వార్థరాహిత్యమే జాతినాగరికతను పెంపొందించినది

గాంధీజీ వొడిలో ఆఖరుఘడియలు
కస్తూరిబాయి భౌతికదేహ పరిసమాప్తి

పూనా, ఫిబ్రవరి 24: శ్రీమతి కస్తూరిబాయి ప్రాణములు పోవుటకు కొద్ది నిమిషములు మందుగా భర్తను దగ్గరకు రమ్మని పిలిచి, ఆయన ఒడిలో తలనెట్టుకొని, ఆ అంకపర్యంకములోనే నిశ్చింతగా ప్రాణములు వదలినట్లు ఇప్పుడే వచ్చిన ఒక వార్త తెల్పుచున్నది. (యు. ప్రె.)

శ్రీమతి కస్తూరిబాయి అంత్యక్రియలు

దహన దృశ్యము

పూనా, ఫిబ్రవరి 23:— చితికి నిప్పంటించిన ఒక్క అరగంటలో మొత్తుగాలి వీచి మంటలు ఉవ్వెత్తుగా లేచెను. గాంధీగారును, తదితరులను కొంతమంద మనలికి వెళ్లి, ఒక చింతచెట్టు క్రింద కూర్చొని, మంటలలో మసి అయిపోవుచున్న మాతృశ్రీ కస్తూరిబాయి భౌతిక దేహమును తదేకదృష్టితో చూచుచుండిరి.

ఈ దహనసంస్కారమును చూడవచ్చిన వారిలో ఈ క్రిందివారుకూడ కలరు: వి. యస్. శ్రీనివాసశాస్త్రి, సర్ ఆర్. పి. పరంజపే, యస్. సి. కేల్కర్, హోతీసింగు దంపతులు, ప్రాణలాల్ దేవకరణ్ నంజీ, వాల్చందు హీరాచందు, విఠల్‌దాస్ ఠాకర్సీ సతి, మధురాదాసు త్రికంజీ, లెఫ్టినెంట్ కర్నల్ భండారీ (జెయిల్ ఇన్‌స్పెక్టరు జనరల్), లెఫ్టినెంటు కర్నల్ షా, పరూల్కర్, జె. యస్. కరందికర్, మెహతా ఇత్యాదులు.

సాయంకాలము 4-30 గంటల వేళకు శ్రీమతి కస్తూరిబాయి అంత్యక్రియలు పూర్తి అయిపోయినవి. చివరవరకు గాంధీగారు దగ్గరనే ఉండిరి.

తల్లిగారి అంత్యక్రియలను జరుపవచ్చిన రామదాసు గాంధీ, దేవదాసు గాంధీగార్లు సుక్రవారమునాడు సంచయన కర్మ పూర్తి యగువరకు ఆగాఖాను భవనములోనే ఉండ నిచ్చుటకు అధికారులు సమ్మతించినట్లు తెలియుచున్నది.

ఢిల్లీ కాంగ్రెసు వాలంటీర్లకు శిక్ష

ఆక్షేపణీయమైన కరపత్రములు పంచినందుకు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23:

న్యూఢిల్లీ ఇండియా ప్రభుత్వ కార్యాలయము ఎదుట ఆక్షేపణీయమైన కరపత్రములు పంచిన నేరమునకై 19 మంది కాంగ్రెసు వాలంటీర్లకు అక్షేపనలు జిల్లా మేజిస్ట్రేటు నెలకి 6 నెలల కఠిన శిక్షలు విధించెను. వీరిలో 13 మందికి యింతకుముందే ఒక సంవత్సరం కఠినశిక్ష స్వాతంత్ర్య దినము నాడు ఇంపీరియలు సెక్రటేరియటుకు దగ్గర ప్రదర్శనాలు జరిపిన నేరములకై విధింపబడి యున్నది. అ. ప్రె.

అహ్మదాబాదులో శిక్షలు

అహ్మదాబాదు, ఫిబ్రవరి 23:— స్వాతంత్ర్యదినోత్సవము సందర్భమున జిల్లా మేజిస్ట్రేటు నిషేధపు ఉత్తరువు నెల్లంఘించి బహిరంగసభలు జరుప ప్రయత్నించారనే నేరమునకై 8 మంది కాంగ్రెసు వాదులకు నెలకి నాలుగు నెలల కఠినశిక్ష పండ్రెహపాయల జరిమానా దానిని చెల్లించనియెడల మరి రెండు నెలల కఠినశిక్షలను మేజిస్ట్రేటు యీదినం విధించెను.

హిందూస్థాన్ టైమ్సు సహాయ సంపాదకుని విడుదల

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:— దేశరక్షణ నిబంధన 26 క్రింద నిర్బంధమున నుండిన "హిందూస్థాన్ టైమ్సు" సహాయ సంపాదకుడు శ్రీ ఇ. నారాయణన్ గారు యీ దినం ఎట్టి మరతులేకుండా ఢిల్లీ చీఫ్ కమిషనరు ఉత్తరువు అనుసరించి విడుదలైరి. అ. ప్రె.

దేశదేశాలనుండి సానుతాపసందేశాలు

పూనా, ఫిబ్రవరి 23:— శ్రీమతి కస్తూరిబాయి మరణమునకు సంతాపమును వెల్లడించుచు. దేశములో వివిధప్రాంతముల నుండియు, విదేశముల నుండియు గూడ సానుభూతి సందేశములు ఆగాఖాన్ భవనమునకు కుప్పలెప్పలుగా వచ్చి పడుచున్నవి. ఇప్పటికే పెక్కు వందల సందేశములు వచ్చినవి. ఇంకను ఎడతెగక వచ్చుచునే యున్నవి.

"ఇకనైనా గాంధీ నెహ్రూలను విడవండి"

శ్రీమతి కస్తూరిబాయి మరణవార్తపై లండనులో వ్యాఖ్య

(ప్రత్యేకవిలేఖరి)

లండన్, ఫిబ్రవరి 23:

శ్రీమతి కస్తూరిబాయి గాంధి మరణం లండన్ పత్రికలలో "నేడు స్పష్టంగా ఉదహరింపబడినది.

ఇకనైనా వేవెల్ గాంధీ నెహ్రూలను విడిపించి ఇండియా కథ నింతటితో పరిసమాప్తి నొందించడం మేలని చాలమంది లేబర్, లిబరల్‌పక్ష పార్లమెంటు సభ్యులు యునైటెడ్ ప్రెస్ విలేఖరి ద్వారా తెలియజేసిరి. గాంధీజీకి సంతాపములో వారు తమ సానుభూతిని వెల్లడించిరి.

పార్లమెంటులోని తన ప్రసంగంలో చర్చిల్ ఇండియాను గూర్చి ప్రస్తావించునని జోస్యం చెప్పిన అనేకమంది వ్యాఖ్యాతలు ఆశాభంగం పొందిరి.

లండను స్వరాజ్యభవనంలో విచారలేఖలు

జెయిలులో శ్రీమతి కస్తూరిబాయి గాంధీగారు మరణించినందుకు తమ గాఢసంతాపమును వెలిబుచ్చుచును, గాంధీగారికిని, భిన్నులయిన వారి కుటుంబసభ్యులకిని తమ హృదయపూర్వక సానుభూతిని తెలుపుచును ఇక్కడి స్వరాజ్యభవన సభ్యులు గాంధీగారికి నేరోక తంతివార్తపంపిరి. శనివారము నాడు స్వరాజ్యభవనములో ఒక ప్రత్యేక సమావేశము నేర్పాటుచేసి సభ్యులందరికిని సానుభూతి తీర్మానము అందజేయబడును.

గ్రేటు బ్రిటనులోని ఇండియను కాంగ్రెసువాదుల కమిటీ కూడ రాగల ఆదివారము నాడు ఒక సభ జరిపి, గాంధీగారికి తమ సానుభూతిని వెల్లడింప బోవుచున్నారు.

'టైమ్స్', 'గార్డియన్' వ్యాఖ్యలు

లండను, ఫిబ్రవరి 23:— గాంధీజీ సతి మరణవార్తపై 'మాంచెస్టరు గార్డియన్', విలేఖరి ఇలా వ్రాసెను. "ఈవిడ అత్యద్భుత స్వతంత్ర వ్యక్తి కాని భర్త విశ్వసించి, సాధింపదలచిన ఆదర్శములకొరకై ఆమె ఆత్మార్పణ చేసుకున్నది. ఆవిడపై సుహృద్భావంగల వారందరు ఆమె మరణమునకు చింతించినప్పటికీ, ఆమె పొందిన భాగ్యమునుగ్రక్తి సంతోషిస్తారు."

'టైమ్స్' పత్రిక వ్యాఖ్య: "గాంధీజీ సతి మొదటనుంచి కడవరకు ఓర్పుగల భార్య. పిల్లల గన్నతల్లి. కాని భర్తగారైన మహాత్ముని మాహాత్మ్యాన్ని బహు అస్పష్టంగానే ఆమె గ్రహించ గలిగింది".

కేడ్‌టౌన్ భారతీయుల సంతాపము

కేపుటౌన్, ఫిబ్రవరి 23:— కస్తూరిబాయి మరణము పట్ల తమ సంతాపమును ప్రకటించుచు కేపుటౌనులోని ఇండియను కాంగ్రెసు సంఘసభ్యులు బొంబాయిలో నున్న శ్రీ రామదాసు గాంధీగారికి తమ సానుభూతి సందేశము తంతి ద్వారా పంపిరి.

అంచెలంచెలమీద ప్రాకిపోయింది

అమెరికా పత్రికలలో ప్రాముఖ్యం వహించింది

న్యూయార్కు, ఫిబ్రవరి 23:

గాంధీజీ సతి మరణవార్త కోస్తానుంచి కోస్తావరకు న్యూస్‌బులెటిన్ల ద్వారా లక్షలాది అమెరికనులకు అందజేయబడినది.

మొదటి పేజీలో ప్రాముఖ్యంగా ఈ వార్తను కొన్ని వందల పత్రికలు ప్రకటించినవి.

గాంధీజీ సతి మరణం భారతమహిళా ప్రపంచమునకు తీరనిలోటని న్యూయార్కు సిటీ కాలేజి ప్రొఫెసర్ డాక్టర్ తారకనాథ దాసుగారు ప్రకటించిరి. కీ॥ శ్రీ॥ కస్తూరిబాయి మూర్తీభవించిన సాంప్రదాయక మహోన్నత భారతమహిళా తత్వమని ఆయన వెల్లడిజేసెను. ఆదర్శములను జీవితంలో ఎన్నడూ ఆమె త్రోసిరాజనక, నిరాడంబర జీవియై కాలం గడిపెనని ఆయన తెలియజేసెను.

బాజ్‌పాయ్ 'సమర్థన'

"గాంధీజీసతి జబ్బుగావుండగా చాల పర్యాయములు ఆమెను విడుదలచేసే యోచన వచ్చిందిగాని, భర్త సమక్షంలోనే వుండిపోవలెనని ఆమె కోరడంచేత, ఆమెకోర్కెను అధికారులు మన్నించిరి; పైగా ఆవిడ నిర్బంధావసంలోనే ప్రముఖవైద్యుడు వుంటూ వున్నాడు. ఆమె మరణం ఇక్కడ చాల సంతాప కారణమైనది" అని సర్ గిరిజా శంకరబాజ్‌పాయ్‌గారు (వాషింగ్‌టన్‌లో ఇండియా గవర్నమెంట్ ఏజంట్ జనరల్) ప్రకటించిరి.

ఇటువంటి విషమసమయంలో గాంధీజీ సతి మరణం జేరానికి అమితమైన విషాదకర సంఘటనయని ఒక ప్రముఖవైద్యుడు డా॥ శరత్ ముఖర్జీగారు ప్రకటించిరి.

శ్రీమతి సరోజినీదేవిగారి సంతాపం

పూనా, ఫిబ్రవరి 24:— భారత నారీలోకమునకు నాయకమణియై అబలయయ్యును అచంచల స్థైర్యరాశియైన ఆమె ఆత్మకు శాంతి కలుగుగాక! ఆమె జీవితంలో అడుగులు తడబడకుండా నుండజేసింది. నిరంతర స్వార్థత్యాగ పూర్తితమైన ఆమెచరిత్రలో ఆమె నుండే భావము ఎరుగదు. ఏ మహాపురుషుని ఆమె ప్రేమించెనో, ఏ మహాత్మునకు ఆమె సేవ చేసి అసమానధైర్యంతో వారి యడుగు జాడల నడచెనో ఆ మహాపురుషుడు చూపిన త్రోవలో నిశ్చల హృదయంతో పరిపూర్ణ భక్తి విశ్వాసములతో నడవింది. మర్త్యలోకంనుండి అమర్త్యలోకానికి వెళ్లిపోయింది. భారతదేశ విఖ్యాత వీరమాతలలో నొకతెయై ఆమె ఉత్తమలోకమును చేరినందుకు మనము ఆనందించవలసి యున్నది.

కస్తూరిబాయి స్మారక సభలో సర్. రాధాకృష్ణన్ ప్రసంగం

కాశీ, ఫిబ్రవరి 23:— "నేడు అగ్రశ్రేణిలో సుప్రసిద్ధులైయున్న రాజకీయ, సైనిక నాయకులందరు పేర్లును విస్మృతిగర్భములో పడిపోయి, వారుచేసిన ఘనసేవలన్నియు పూర్తిగా మరపుపాలయి మాయమయినప్పుడు గాంధీ మహాత్ముని పేరు మానవజాతి ఉద్ధారకుడుగాను, భవిష్యత్తు పాలిటి యుగపురుషుడుగాను అఖిల ప్రపంచముచేతను త్రికరణశుద్ధిగా తప్పక స్మరింపబడగలదు" అని హిందూ విశ్వవిద్యాలయోపాధ్యక్షులైన శ్రీయన్. రాధాకృష్ణన్ గారు కస్తూరిబాయిమృతికి సంతాపమును వెల్లడించుటకు విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులును, ఉద్యోగులును, విద్యార్థులును కూడిన ఒక పెద్దసభలో ఉపన్యసించుచు గాంధీగారి లోకోత్తరత్వమును విశదీకరించిరి. తరువాత కీర్తిశేషురాలైన శ్రీమతి కస్తూరిబాయినిగురించి వారిట్లు ప్రసంగించిరి.

"నేడు మనలను సంతాపములో ముంచిపోయిన శ్రీమతి కస్తూరిబాయి తన నిస్స్వార్థమైన భక్తి శ్రద్ధలతోను, భర్తగారి లక్ష్యాలలోను, ఆదర్శాలలోను తన్మయముగా ఏకమైపోయి పూర్తిగా ఆయన సేవకు అంకితముచేసిన ఆత్మార్పణతోను భారతదేశపు స్వాతంత్ర్యసమరచరిత్రలో ఒక శాశ్వత స్థానమును సంపాదించుకొన్నది. ఇంచుమించు 60 ఏండ్లు ఆయనకు నిత్య సహచారిణియై, ఆయన సేవ ఏమరకుండ, ఎండవానలలోను, కష్ట సుఖములలోను కూడ ఆయనకు తోడునీడగా ఉండినది. చడీ చప్పుడూ లేని ఆమె సేవాధర్మము, ఆమె త్యాగము, ఆమె వినయ విధేయతలు, ఆమె గాఢ విశ్వాసమును పరిశీలించి చూచినచో మనకు వెంటనే పురాణ కాలమునాటి మహనీయ మహిళామూర్తులు అనసూయా అరుంధతులు జ్ఞాపకమునకు వత్తురు. వా రెవరును కీర్తి కాంక్షతో ప్రవర్తించినవారు కారు. వారి నిస్స్వార్థ ప్రవర్తనలే జాతినాగరికతను పెంపొందించుటకు తోడ్పడినవి."

కాంగ్రెస్ వర్కింగు కమిటీ సభ్యుల ఆరోగ్యస్థితి

నెహ్రూగారు తూకంతగ్గారు | పటేల్‌గారు ఆరోగ్యంగా వున్నారు

అసెంబ్లీలో హోంమెంబరుగారి సమాధానాలు

సర్దార్ పటేల్

పండిట్ జవహర్‌లాల్

సయ్యద్ మహమ్మద్

వర్కింగ్‌కమిటీ మెంబరులలో ఎవ్వరికిగాని తీవ్రమైన రుగ్మత ఏమీలేదు.

నిర్బంధంలో వున్నది మొదలుకొని జవహరలాల్ నెహ్రూగారి తూకం తగ్గింది. ఐనా వారి ఆరోగ్యం తిన్నగానే వుంది.

వల్లభాయి పటేల్‌గారు చాలా సంవత్సరాలుగా 'స్పాస్టిక్ కోలన్' అనే జబ్బుతో బాధపడుతూ వుండిరి. నిర్బంధంలో వున్న తరువాత వారి ఆరోగ్యం క్షీణించలేదు.

డాక్టర్ మహమ్మదుగారికి మెడమీద రణమొకటి లేచింది. జనవరి 6 వ తేది శస్త్రచికిత్స చేయబడినది. అదిమొదలు వారి ఆరోగ్యం త్వరత్వరగా వృద్ధిచెందింది.

శ్రీ వల్లభభాయి పటేలుగారు చాలా సంవత్సరాలుగ 'స్పాస్టిక్‌కోలన్' అనే జబ్బుతో బాధపడుతూ వున్నారనీ, అది జీర్ణకోశానికి సంబంధించిన తీవ్రవ్యాధికాదనీ, నిర్బంధంలో వున్న తరువాత వారి ఆరోగ్యం క్షీణించలేదనీ, వారి తూకం తగ్గలేదనీ, ఇటీవల వారి ఆరోగ్య స్థితిని గురించి తృప్తికరమైన వార్తలే వచ్చినవనీ హోం మెంబరుగారు మరొక ప్రశ్నకు జవాబిచ్చారు.

నిర్బంధంలో వున్న తక్కిన వర్కింగు కమిటీ మెంబరుల ఆరోగ్యాన్నిగురించి ప్రభుత్వంవారు జాగరూకత వహిస్తూనే వున్నారనీ, వారి ఆరోగ్యం సంతృప్తికరంగానే వుంటున్నదనీ చెప్పారు.

నక్షత్రప్రశ్న:— ఎక్కడ జబ్బులో వున్నవారిని విడుదల చేయటానికగాని, లేక వారియిష్టం వచ్చిన వైద్యులచేత చికిత్స చేయించుకోటానికి గాని ప్రభుత్వంవారు సమ్మతిస్తారా?

జ:— వర్కింగు కమిటీ మెంబరులలో ఎవ్వరికిగాని తీవ్రమైన రుగ్మత ఏమీలేదు. సాధ్యమైన వైద్యసహాయం యీయత్తూ వారందరికీ లభ్యమవుతూనే వున్నది.

ప్ర:— వర్కింగు కమిటీ మెంబరులు తమ బంధువులతోను, మిత్రులతోను నియమితకాలాల్లో ఇంటర్ వ్యూలు సంభాషించటానికి ప్రభుత్వంవారు అనుమతిస్తారా?

జ:— లేదు.

సర్దార్ మంగళసింగుగారి ప్రశ్నకు సమాధానం చెప్పుతూ హోంమెంబరుగారు వర్కింగుకమిటీ సభ్యులు అహమ్మద్‌నగర్‌లో నిర్బంధింపబడి వున్నారనిన్నీ, వారమునకు రెండు వుత్తరాలు తాము వ్రాయటానికు నాలుగు ఉత్తరాలు ఇతరులవల్ల తాము తెప్పించుకొనుటకు అనుమతింపబడినవనీ, బొంబాయి రాష్ట్రంలో ప్రచురింపబడి సెన్సారిటీ జైదీలకొరకు అమ్మబడిన వార్తాపత్రికల నుంచి కొన్నింటిని వారు తెప్పించుకొనవచ్చునని తెల్పిరి. అలిగాక ఈ దినమ నదహరించిన పత్రికలుకూడా తెప్పించుకోగలుగుతున్నారు. హిందూ (మద్రాసు) స్టేట్సుమన్, అమృతబజార్ పత్రికలు (కలకత్తా) బ్రిబ్యూన్ (లాహోరు) లీడర్ (అలహాబాదు), మాంచెస్టర్ గార్డియన్ (వారపత్రిక) న్యూస్టేట్సుమన్.

ఆహారమునకు వారికి కావలసినవస్తువులు కావలసినంత ప్రభుత్వంవారి ఖర్చుమీద తెప్పించుకోగలిగి యున్నారు. అంతా యింతా అని ప్రమాణంలేదు.

నెహ్రూ తూకం తగ్గింది

నిర్బంధంలో వున్నది మొదలుకొని జవహర్‌లాల్ నెహ్రూగారి తూకం తగ్గింది. ఐనా, వారి ఆరోగ్యం తిన్నగానేవున్నది. వారి ఆరోగ్యాన్ని పరిశీలన చేస్తూవుండే వైద్యులకు అవసరమని తలంచిన రోగాలు ప్రభుత్వఖర్చుమీద వారికి సరళరా చేయబడుతున్నవి. ప్రత్యేకంగా తమకు వేరొక ఔషధం సప్లయి చేయవలసినదని నెహ్రూగారి రిజర్వరకు కోరినట్లు తమ కెరుక లేదని హోంమెంబరుగారు తెల్పిరి.

కస్తూరిబాయి స్మారక సభల నిషేధం

మరికొన్ని సానుతాప సందేశములు

వివిధ నగరములలో అరెస్టులు

బొంబాయి, ఫిబ్రవరి 23:— నేడుదయం బొంబాయి ఉత్తరభాగంలో యిద్దరిని అరెస్టుచేసిరి.

నేటి సాయంత్రం చౌపాతిలో సమిగూడిన కొందరిని చదరపించి పోలీసులు అక్కడవున్న 40 మందిని అరెస్టు చేసిరి. వారిలో ఏడుగురు స్త్రీలు. గాంధీజీ సతి ఆత్మశాంతికై అక్కడ ప్రార్థనలు జరుపుటకు వారు సమావేశమైనారట. నగరంలో దుకాణాలను మూయవలసిందని బలవంతపెట్టినందు కని వివిధప్రాంతములలో 10 మందిని పోలీసులు అరెస్టుచేసిరి.

మీరట్ మేజిస్ట్రేట్ ఉత్తర్వు

మీరట్, ఫిబ్రవరి 23:— నగరంలో బజార్లన్నీ కొన్ని ముస్లిం దుకాణాలతో సహా 'గాంధీజీ సతి స్మారకార్థం మూతపడినవి. విద్యాసంస్థలను మూసివేసిరి.

నగరంలో అధికార్ల అనుమతి పొందిన స్మారకసభలు తప్ప, మరే సభలు జరుగరావనీ, అయిదుగురు, అంతకంటె ఎక్కువ మంది వీధులలో సమిగూడరాదని క్రి. ప్రో. కోడ్ 144 వ సెక్షన్ క్రింద మీరట్ సిటి మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేసెను.

అరెస్టులు

సూరత్, ఫిబ్రవరి 24:— గాంధీజీ సతి స్మారకార్థం నేడు నగరంలోని విద్యాసంస్థలన్నీ మూత పడినవి.

నేటి సాయంత్రం నగరంలో ఒక ఊరేగింపును పోలీసులు ఆపివేసి; పదిమందిని ప్రశ్నించడానికి అరెస్టుచేశారు. అరెస్టయిన వారిలో ఆర్గురు ఆడపిల్లలు. కొంతసేపైన తర్వాత పోలీసులు అందరినీ విడిచిపెట్టిరి

'ప్రభుత్వమునకు మాయనిమచ్చ'

కస్తూరిబాయి మరణమునుగురించి సర్ పి. సి. రేగారు ఇట్లు ప్రకటించిరి: "జెయిలులో శ్రీమతి కస్తూరిబాయి మరణించుట ఇండియాప్రభుత్వమునకు మాయనిమచ్చ. ఈ దుఃఖసమయములో భారతీయులందరి హృదయములును గాంధీగారితో పాటు పరితపించుచున్నవి."

కాశీ కృష్ణాచారిగారి సందేశం

గాంధీజీసతి మరణం దేశానికంతకూ నష్టదాయకమని పండిత కాశీ కృష్ణాచారిగారు గుంటూరునుండి ప్రకటించిరి. ఈ బాధను భరించుటకు గాంధీజీకి భగవంతుడు శక్తి నిచ్చుగాకయని ఆయన పరమేశ్వరుని ప్రార్థించెను.

సింధు శాసనసభలో 15 నిమిషముల విరామం

కరాచీ, ఫిబ్రవరి 23:

గాంధీజీ సతి మరణమునకు చింతిస్తూ, గాంధీజీకి సానుభూతిని ప్రకటిస్తూ సింధు శాసనసభ నేడు 15 నిమిషములు స్మారకచిహ్నంగా పని విరమించింది. సింధు ప్రధాని సర్ గులాం హిదయతుల్లా, మంత్రులు సయ్యద్, మీరాన్, మహమ్మద్ పాగారలు తమ సంతాపమును బహిరంగముగా వెల్లడించిరి.

అసెంబ్లీలో ప్రకటనను గురించి అధ్యక్షుని సమాధానం

ఢిల్లీ, ఫిబ్రవరి 24:— అసెంబ్లీ అధ్యక్షులు నిన్నను తాను, డా॥ జెయ్కర్ గారు ప్రశ్నోత్తరములు కొనాగానే ప్రకటన చేయరాదని ఒప్పుకొనియున్నారు కాబట్టి అపోహ లుండకుండుటకై యిట్లు తెలిపిరి: గాంధిగారి భార్య మరణము మనందరకు విచారంకలిగించిన విషయమున ఆమె గౌరవార్థము సభా విరామం ప్రతిపాదింప దలచినచో, అట్టి తీర్మానాలు సభ్యుల మరణముల గూర్చి మాత్రమే చేయవలసి యుండును. అట్లుకాక డా॥ జెయ్కర్ గారు తమ పార్టీతరఫున తాను నాటి కార్యక్రమములో పాల్గొనమని చెప్పుటకు లేచినచో సంప్రదాయం ప్రకారం, ప్రశ్నోత్తరాలయినపిదప కార్యక్రమంలో మొదటి అంశము ప్రారంభింపగానే లేచి చెప్పవచ్చు. ఈ విషయమున సభాసంప్రదాయం మార్చుటకు పార్టీ నాయకులందరితో నేను చర్చింప యిష్టపడుదును."

రాష్ట్రీయ రైతు మహాసభకు అనుమతి లేదు

బెజవాడ, ఫిబ్రవరి 24:— మార్చి 14, 15 తేదులలో జరుగునని ప్రకటించబడిన రాష్ట్రీయ రైతుమహాసభకు అనుమతి యిచ్చుటకు వీలులేదని కృష్ణాజిల్లా మేజిస్ట్రేటు తెలియజేసిరని తెలియుచున్నది. స్వ. వి.

ఆంధ్రదేశమంతటా సంతాపసభలు

(స్వకీయవిలేఖరుల వద్దనుండి)

బెజవాడ

శ్రీ కస్తూరిబాయి మరణవార్త తెలియగానే నిన్నటి నగరం యూరత్తూ హర్తాళం జరిగినది. శవరాత్రికి అరుదెంచిన యాత్రికుల కీవార్త విషాదాశ్చర్యములు కలిగించెను. కాఫీహోటళ్లు, పూటకూలిండ్లు కూడా మూయబడెను.

ది 23-2-44 న శ్రీ పెదిమండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో రాత్రి 8 గంటలకు కాంగ్రేస్ మాజీపురాపి వంకటాచారియం. ఏ గారి అగ్రక్షతను పట్టణ కమ్యూనిస్టుపార్టీ, యువజన, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాల ఆధ్వర్యాన సంతాప సభ జరిగింది. యీ క్రింది తీర్మానంతో సభ ముగిసింది.

దేశస్వాతంత్ర్య సమరానికి భర్తతో హాటు గూడ్జలిత్తాన్ని అంకితంచేసిన శ్రీ కస్తూరిబాయి త్యాగాలను ఉగ్గడిస్తూ తెలుపుర మహాజనులు మహాత్మునికి వారి కుటుంబానికి, హృదయపూర్వక సానుభూతి అందజేస్తున్నారు.

శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారి అకాల మరణమునకు బెజవాడ దిపాల్ ఎంప్లాయీస్ యూనియన్ వారు విచారమును వెల్లడించుచు తీర్మానించిరి.

బెజవాడలో ఉదయభారతి గురుకుల విద్యార్థులు శ్రీ గుంటకపు పుల్లారెడ్డిగారి అధ్యక్షతను సభచేసి సానుభూతి తీర్మానాన్ని చేశారు. శ్రీ ఏ. గోపాలరావు, కృష్ణశర్మ, పరమేశ్వరరావు ప్రభృతులు చాలా మంది ఉపన్యసించారు.

నెల్లూరు

ఫిబ్రవరి 23:— శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారు స్వర్గస్థులు అవుటకు విచారము తెలుపుచు సింహపురి (నెల్లూరు) పౌరజనులు నేడు స్మారకసభ జరిపిరి. దానికి గంధవరపు హనుమాయిడిగారు అధ్యక్షత వహించిరి.

సంతాపతీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. పురమున నేడు 23 తేదీ కస్తూరిబాయిగారు కీర్తిశేషులైనారని వినగానే నవాబుపేట, స్టోన్‌హౌసుపేట, ట్రంకురోడ్డు, చిన్నబజారు, పెద్దబజారులోని అంగళ్లు దుఃఖచిహ్నముగా మూయబడెను. నెల్లూరు వంకటగిరి రాజాగారుహైస్కూలు కళాశాల మూయబడినవి. ఇతర ఉన్నత పాఠశాలలుకూడా మూయబడెను. అనేక విద్యార్థులు దుఃఖచిహ్నములుగ నూల్తులకు నల్లగుడ్డలను ధరించిరి.

మచిలీపట్నం

ఫిబ్రవరి 23:— కస్తూరిబాయి గాంధి మరణవార్త తెలియగానే బచ్చుపేటలో 'రాటికల్ లాడ్జి' 'హోములాడ్జి' యునైటెడ్ లాడ్జిలలోని విద్యార్థులు సమావేశమై శ్రీ కస్తూరిబాయి మరణము పట్ల సంతాపమును వెలిబుచ్చుచు ప్రభుత్వచర్యను నిరసించుచు మహాత్మ గాంధిగారి కుటుంబమునకు తమ సంతాప సందేశమును అందజేసిరి.

కస్తూరిబాయి స్మారక సభలు నిషేధం

మరికొన్ని సానుతాప సందేశములు

వివిధ నగరములలో అరెస్టులు

బొంబాయి, ఫిబ్రవరి 23:— నేడుదయం బొంబాయి ఉత్తరభాగంలో యిద్దరిని అరెస్టుచేసిరి.

నేటి సాయంత్రం చౌపాతిలో సమిగూడిన కొందరిని చదరపించి పోలీసులు అక్కడవున్న 40 మందిని అరెస్టు చేసిరి. వారిలో ఏడుగురు స్త్రీలు. గాంధీజీ సతి ఆత్మశాంతికై అక్కడ ప్రార్థనలు జరుపుటకు వారు సమావేశమైనారట. నగరంలో దుకాణాలను మూయవలసిందని బలవంతపెట్టినందు కని వివిధప్రాంతములలో 10 మందిని పోలీసులు అరెస్టుచేసిరి.

మీరట్ మేజిస్ట్రేట్ ఉత్తర్వు

మీరట్, ఫిబ్రవరి 23:— నగరంలో బజార్లన్నీ కొన్ని ముస్లిం దుకాణాలతో సహా 'గాంధీజీ సతి స్మారకార్థం మూతపడినవి. విద్యాసంస్థలను మూసివేసిరి.

నగరంలో అధికార్ల అనుమతి పొందిన స్మారకసభలు తప్ప, మరే సభలు జరుగరావనీ, అయిదుగురు, అంతకంటె ఎక్కువ మంది వీధులలో సమిగూడరాదని క్రి. ప్రో. కోడ్ 144 వ సెక్షన్ క్రింద మీరట్ సిటి మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేసెను.

అరెస్టులు

సూరత్, ఫిబ్రవరి 24:— గాంధీజీ సతి స్మారకార్థం నేడు నగరంలోని విద్యాసంస్థలన్నీ మూత పడినవి.

నేటి సాయంత్రం నగరంలో ఒక ఊరేగింపును పోలీసులు ఆపివేసి; పదిమందిని ప్రశ్నించడానికి అరెస్టుచేశారు. అరెస్టయిన వారిలో ఆర్గురు ఆడపిల్లలు. కొంతసేపైన తర్వాత పోలీసులు అందరినీ విడిచిపెట్టిరి

'ప్రభుత్వమునకు మాయనిమచ్చ'

కస్తూరిబాయి మరణమునుగురించి సర్ పి. సి. రేగారు ఇట్లు ప్రకటించిరి: "జెయిలులో శ్రీమతి కస్తూరిబాయి మరణించుట ఇండియాప్రభుత్వమునకు మాయనిమచ్చ. ఈ దుఃఖసమయములో భారతీయులందరి హృదయములును గాంధీగారితో పాటు పరితపించుచున్నవి."

కాశీ కృష్ణాచారిగారి సందేశం

గాంధీజీసతి మరణం దేశానికంతకూ నష్టదాయకమని పండిత కాశీ కృష్ణాచారిగారు గుంటూరునుండి ప్రకటించిరి. ఈ బాధను భరించుటకు గాంధీజీకి భగవంతుడు శక్తి నిచ్చుగాకయని ఆయన పరమేశ్వరుని ప్రార్థించెను.

సింధు శాసనసభలో 15 నిమిషముల విరామం

కరాచీ, ఫిబ్రవరి 23:

గాంధీజీ సతి మరణమునకు చింతిస్తూ, గాంధీజీకి సానుభూతిని ప్రకటిస్తూ సింధు శాసనసభ నేడు 15 నిమిషములు స్మారకచిహ్నంగా పని విరమించింది. సింధు ప్రధాని సర్ గులాం హిదయతుల్లా, మంత్రులు సయ్యద్, మీరాన్, మహమ్మద్ పాగారలు తమ సంతాపమును బహిరంగముగా వెల్లడించిరి.

అసెంబ్లీలో ప్రకటనను గురించి అధ్యక్షుని సమాధానం

ఢిల్లీ, ఫిబ్రవరి 24:— అసెంబ్లీ అధ్యక్షులు నిన్నను తాను, డా॥ జెయ్కర్ గారు ప్రశ్నోత్తరములు కొనాగానే ప్రకటన చేయరాదని ఒప్పుకొనియున్నారు కాబట్టి అపోహ లుండకుండుటకై యిట్లు తెలిపిరి: గాంధిగారి భార్య మరణము మనందరకు విచారంకలిగించిన విషయమున ఆమె గౌరవార్థము సభా విరామం ప్రతిపాదింప దలచినచో, అట్టి తీర్మానాలు సభ్యుల మరణముల గూర్చి మాత్రమే చేయవలసి యుండును. అట్లుకాక డా॥ జెయ్కర్ గారు తమ పార్టీతరఫున తాను నాటి కార్యక్రమములో పాల్గొనమని చెప్పుటకు లేచినచో సంప్రదాయం ప్రకారం, ప్రశ్నోత్తరాలయినపిదప కార్యక్రమంలో మొదటి అంశము ప్రారంభింపగానే లేచి చెప్పవచ్చు. ఈ విషయమున సభాసంప్రదాయం మార్చుటకు పార్టీ నాయకులందరితో నేను చర్చింప యిష్టపడుదును."

రాష్ట్రీయ రైతు మహాసభకు అనుమతి లేదు

బెజవాడ, ఫిబ్రవరి 24:— మార్చి 14, 15 తేదులలో జరుగునని ప

కావలెను

చౌల బస్సులు గల ఒక వర్క్‌షాపులో ఫోర్‌మన్‌గా పనిచేయుటకు, లోగడ అనుభవమున్న ఒక మోటార్ కార్ మెకానిక్కున్ను, మోటార్ కార్ డైనమో వైండింగువారైనవారిని, లోగడఅనుభవమున్న ఒక యిలెక్ట్రిషియను, కావలెను. ఎంతతక్కువ జీతము కావలెనో తెలుపుచూ, యోగ్యతాపత్రముల నకళ్లతో దరఖాస్తులు పంపుకొనుడు.

Chittoor Motor Transport Co, Ltd, Chittoor P. O. & Dt

రెండరు నోటీసు

తణుకు గోదావరి జిల్లా బోర్డు యాజమాన్యములో నున్న ఆయుర్వేద వైద్యశాలలకు 1944-45 సంవత్సరమునకు కావలసిన ఆయుర్వేదౌషధములు సప్లయి చేయుటకు రిజిస్టర్డు ఆయుర్వేద ఫార్మసీల నుండి ది 3-3-1944 సం॥రం తేది మధ్యాహ్నం 4 గంటలలోపున సీలువేసిన టెండర్లు కలుపబడునైనది.

టెండరునోటీసు, కావలసిన ఔషధముల జాబితాకొరకు దరఖాస్తు చేయవలయును.

తణుకు గోదావరిజిల్లా బోర్డు ఆఫీసు. తారీఖు 21-2-44. } (సం.) కె. కేశవరామమూర్తి, చైన్-ప్రెసిడెంటు, జిల్లాబోర్డు. (వెబ్సైటు 23 (2) క్రింద)

నోటీసులు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే

ఈ కంపెనీవారికి 1944 మార్చి, ఏప్రిల్, మేనెలలలో ప్రతి రోజు షుమారు 30 ఇంపీరియల్ మణుగులు తాజా కూరకాయలు సప్లయిచేయుటకు ఆఫర్లు కోరబడుచున్నవి. కూరకాయలు పలురకములుగా వుండవలెను. ఉల్లిగడ్డలు, ఉల్లిపాయలు, వంకాయలు, బెండకాయలు, సుమ్మకీకాయలు, టోమెటోలు, బటాణీ, చిక్కుడకాయలు మొదలైన రకములు సప్లయి చేయవలెను. సదరు కూరకాయలు పెరంబూర రైల్వేకూరగాయల మార్కెటు స్టాలు వద్ద ఉచితంగా డెలివరీ చేయవలెను. సప్లయి చేయు ప్రతిరకానికి ప్రత్యేకంగా ధరలు తెలుపవలెను. ఇతర వివరములు దినువ సంతకము చేసినవారినుండి తెలిసికొనవచ్చును.

మద్రాసు 24-2-44 } టి. స్టీఫెన్‌సన్, చీఫ్ కమర్షియల్ మేనేజరు.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే కంపెనీ లిమిటెడ్.

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే రాయపురం 'సి' షెడ్డులో యిప్పుడు స్టోరుచేయున్న దినుసుసామానులు కొనుటకు ఆఫరులు కోరబడుచున్నవి.

(1) 3000 ఫాకీ 10 పౌండు వనస్పతి డబ్బాలు.
(2) షుమారు 90000 మంచిస్థితిలోనున్న వాడిన బోగీగోలాలు. వివరములు దిగువతెలుపబడినవి.

దియ్యం గోరాలు	3 మణు	36,000
డిటో డిటో	2 ,,	30,000
పప్పు గోరాలు		6,500
చక్కెర గోరాలు		2,000
ఉప్పు గోరాలు		8,000
మిరపకాయలుపచ్చగా గోరాలు		7,500
		90,000 గోరాలు

ఒక్కొక్క అయిటములో తెలిపినసంఖ్య షుమారుగా మాత్రమే యివ్వబడినవి. పైన తెలిపిన సంఖ్యలో సరిగా దెలిపరిచేయుటకు కంపెనీవారు గ్యారంటీ యివ్వరు. వాటిలో చేరుకొనగూడదు. గోరాలు లాట్లుగా తీసికోవలెను.

"ఫాకీగోరాలు మరియు/లేక ఫాకీ వనస్పతి డబ్బాలు"అని కవరుపైవ్రాసి సీలుచేసి, ఆఫరులు దిగువ సంతకము చేసినవారికి 1944 మార్చి 31వ తేదీకి మించకుండా చేరునట్లు పంపవలెను.

మద్రాసు 25-2-44 } టి. స్టీఫెన్‌సన్, చీఫ్ కమర్షియల్ మేనేజరు.

నర్సరావుపేట మ్యునిసిపల్ సరఫరాలు

హద్దులలో యిదినుండి నుదహరించినవాటి మీద 1-4-1944 వ తేదీమొదలు 31-3-45 వ తేదీదాకా ఫీజు వసూలు చేసికొనుటకు నర్సరావుపేట మ్యునిసిపల్ ఆఫీసులో శ్రీ కటికిమహేశ్వరరావుగారికి ది 1-3-1944 వ తేదీ ఉదయము 9-30 గంటలు మొదలు బహిరంగముగా వేలము వేయబడునని యిందు మూలముగా ప్రచురపరచబడినది.

వేలముపరతులు ది 17-1-1944 వ తేదీగల గుంటూరుజిల్లా గజెట్టు చూడుడు.

1. మ్యునిసిపల్ కార్టుబండ్లు.
2. మ్యునిసిపల్ కూలీగాయలమార్కెటు
3. మ్యునిసిపల్ బస్టాండు.
4. మ్యునిసిపల్ ప్లాటర్ హౌసు.
5. గొర్రెలు, మేకలు, పైరా పశువుల మార్కెటు.

నర్సరావుపేట మ్యునిసిపల్ ఆఫీసు, 17-2-44. } పి. జి. శాస్త్రి, కమిషనరు.

కాశ్మీర్ దగ్గుల అమోఘనివారిణి

గంటల పంచాంగం

స్వభాను సం॥ ఫాల్గుణ శు॥ ద్వితీయ 1944 సం॥ ఫిబ్రవరి 25 శుక్రవారం

శు॥ ద్వి తె 4-18పూ॥ భా॥ రా 9-52వర్జ్యం తె 6-57 ల.

శు॥ తృతీయ ఫిబ్రవరి 26 శనివారం

శ॥ తృ రా 2-8 ఉ॥ భా॥ రా 8-22 శేష వర్జ్యం ఉ 8-22 కు.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ ఫాల్గుణ॥ శు॥ ద్వితీయ శుక్రవారము

చర్చిలు సమీక్ష

"ఇది చింతించుటకు గాని, ఆనందాతిరేకముచే ఉప్పొంగిపోవుటకు గాని సమయం కాదు. మన మందరమూ ఏకాశయంతో అచంచల దీక్షతో విజయసాధనసన్నాహాలలో ఏకాగ్రచిత్తులమై త్వరపడవలసిన సమయ మిది. సంగ్రామ మీ వత్సరము ముగియు నని నే నెన్నడూ చెప్పలేదు. నాజీ యుద్ధయంత్రం పరాజయ పరంపరలచే మొక్కవోయియున్నా, ఇంకా పటుత్వం చెడలేదు." చర్చిలు మొన్న సంగ్రామసమీక్ష యొనర్చుచు నుడివిన పైవాక్యములు, 1940 సంవత్సరమున నతడు ప్రధాని పదవిని స్వీకరించి, యుద్ధనిర్వహణభారమును వహించినపుడు బ్రిటిషు దేశీయుల కొసగిన సందేశమును జ్ఞప్తికి దెచ్చుచున్నవి.

నాటికిని నేటికిని సంగ్రామ పరిస్థితులు పూర్తిగ మారి పోయినవి. ఆనాడు విజయ పరంపరలచే అక్షరాజ్యముల ప్రభ జాజ్వల్యమానముగ వెలిగి పోవుచుండెను. బ్రిటన యుద్ధరంగమున ఏకాకియై శత్రువాహినుల ప్రతిఘటించి నిలువరింపవలసివచ్చెను. అట్టి నిస్సహాయస్థితి నేడు జర్మనీకి పట్టినది. మిత్రరాజ్యములు నేడు విజయోత్సాహముతో వలుదిశలనుండియు జర్మనీపై కమ్ముకొని వచ్చుచున్నవి. ఇట్టి స్థితిలో చర్చిలు ప్రధానిపై విధముగ హెచ్చరించుట కొంతవరకు దురూహ్యముగ గనుపింపవచ్చును. కాని, సంగ్రామము ఇంచుమించు ముగిసి జర్మనీపై "తుది దెబ్బ మాత్రమే తరువాయి" గనున్నదనుభావము ఇటీవల బ్రిటన అమెరికాలయందు వ్యాపించుచున్నది. దానితోబాటు, ప్రభుత్వముపై విమర్శలు గూడ అధికమగుచున్నవి. ఇట్టి భావమును తొలగించి, ప్రజలలో సంగ్రామ నిర్వహణదీక్షను పెంపొందించుటకుగాను చర్చిలు వైవిధముగ హెచ్చరించి యుండు నని తలంచుట తప్పగాదు. అందును కొలది కాలములో రెండవరంగము ప్రారంభింపవలసియున్న సమయమున నిట్టి హెచ్చరిక అనవసర మని యెవరును చెప్పజాలరు.

చర్చిలు తన ప్రసంగమున, జర్మనీపై విమానదాడుల ప్రాముఖ్యతను గురించి విస్తరించియుండెను. ఇరు దినసహజ మగున దెద్దియు లేదు. సంగ్రామభార మంతయు నింతవరకు రష్యా, అమెరికా దేశములే వహించుచున్నవనుభావము ఇటీవల కొన్ని మిత్రరాజ్యములలో వ్యాపించియున్నది. అట్టి అభిప్రాయమును తొలగించినదే దప్ప, మిత్ర సంబంధమునకు బ్రిటను గావించుచున్న త్యాగములు విస్మరింప బడవచ్చును. అదిగాక బ్రిటను, అమెరికా లిపుడు సాగించుచున్న ప్రధానమగు యుద్ధచర్య విమానదాడులే యని చెప్పవచ్చును. ఈ ఉభయదేశములు ఇటలీయందు సేనలదింపి భూమిపైగూడ పోరాటము సాగించుచున్న విషయము నిజమే. కాని, నాజీ నాయకులచటకు 18 డివిజనులకంటె ఎక్కువ పంపియుండలేదు. హిట్లరు సేకరించి యుంచిన 300 డివిజనులయందిది యెన్నవవంతు! అయినను మిత్రసేనల పురోగమన మీ రంగమున అనుకొనిన దానికంటె చాల మందముగ నున్నదని అంగీకరింపక తప్పదు. ఇందుకు కారణములగురించి చర్చిలు దెలిపిన వివరములు, ఆంగ్ల ప్రజల నెంతవరకు సంతృప్తిపరచునో చెప్పుట కష్టము. కాని, బ్రిటిషు అమెరికను విమానదాడులు నాజీ యుద్ధయంత్రమునకు గల్గించుచున్న నష్టము మాత్రము అపారము. రెండవ రంగమింకను ప్రారంభము గాలేదని చింతించు సోవియటు నాయకులు గూడ దీని సంగీకరించుచునే యున్నారు.

కాని, యుద్ధ నిర్వహణముకంటె క్లిష్టతర మగు రాజ్యతంత్రసమస్య లిపుడు మిత్ర నాయకుల నెదుర్కొనియున్నవి. తూర్పురంగమున సోవియటు సేనలు పోలండు నుప్రవేశించుటతో పోలిషు సమస్య స్పష్టరూపముతో వైకివచ్చినది. అటులనే బాల్టికు రాష్ట్రముల సమస్యగూడ మరల ప్రత్యక్షమగుచున్నది. పోలండు రక్షణకొరకే, బ్రిటను జర్మనీపై యుద్ధము ప్రకటించియుండె నను విషయము మరువరాదు. అందుచే పోలండు సరిహద్దుల నెపుడును బ్రిటను హామీ చేసియుండలేదని చర్చిలు గావించిన ప్రకటన కొందర కాశ్చర్యముగల్గింపవచ్చును. రష్యాకు బలవత్తర మగు పడమటి సరిహద్దు లవసర మనియు, పోలండులో కర్జను నిర్ణయించిన సరిహద్దులు న్యాయమైన వనియు చర్చిలు దెలిపిన అభిప్రాయములు పోలిషునాయకులకు దిగులు గల్గింపకమానవు. వారి భావము లెటులున్నను, సోవియటు నాయకులు వాంఛితముల సంతృప్తిపరచి, మెటులైనను రష్యాతో మైత్రిని బలపరచుకొనుటకు బ్రిటిషు ప్రభుత్వము సంకల్పించుకొనియున్న దని చర్చిలు ప్రసంగమువలన స్పష్టమగుచున్నది.

ఒక్కరష్యాతోనే గాదు. నాజీ యుద్ధయంత్రమును పూర్తిగ నిర్మూలించి, సంపూర్ణ విజయము సాధించుటకుగాను, ప్రతిదేశమును ప్రతిపక్షమును పూర్తిగ నుపయోగించుట చర్చిలు ఉద్దేశము. సంగ్రామము ముగిసినతరువాత గాని విభేద కారణములగు సమస్యల ప్రసక్తిని దలపెట్టరాదని ఆతని తలంపు. పోలండు విషయమున గాని, బాల్కనురాష్ట్రము వ్యవహారములయందు గాని, చర్చిలు వైఖరికది యొక్కటే కారణము. చర్చిలు అనుసరించుచున్న ఈ రాజనీతి ఇతర మిత్రదేశములను, అందు ముఖ్యముగ ఆక్రమితదేశముల ప్రజల వైఖరియం దెట్టి మార్పుల గల్గించునో చూడవలసియున్నది.

కీ॥ శే॥ దారా శివరావుగారు

బందరు, ఫిబ్రవరి 23:— దారా శివరావుగారు ఆదివారం రాత్రి స్వర్గస్థులైరి. స్థానిక ఆంధ్రబ్యాంకు మేనేజింగు డైరెక్టరుగా నున్న శ్రీ తాడేపల్లి శ్రీరాములగారి అధ్యక్షతను సమావేశమై శ్రీ శివరావుగారు బ్యాంకుకు డైరెక్టరుగానుండి చేసిన సేవను స్మరించుకొని, బ్యాంకును సోమవారం మూయం దలచి, సంతాపమును తీర్మానించిరి. (స్వ. వి.)

అల్లాబక్సు హత్యకేసు

సక్కూరు, ఫిబ్రవరి 23: ఈవారం ప్రకటింప వలసిన అల్లాబక్సు హత్యకేసు తీర్పు 26 వ రాత్రోపు లేదని ప్రకటింపబడును.

ఎండమావులవంటి పాశ్చాత్యనాగరికత

విడనాడి జాతీయసంస్కృతిని విద్యార్థులు పునరుద్ధరించాలి

(శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు)

మదనపల్లి, ఫిబ్రవరి 23:— "మనమూ-మనభాష" అను విషయమును గూర్చి శ్రీ కోరాడ రామకృష్ణయ్యగారు, టౌనుహాలులో జరిగిన దివ్యజ్ఞాన కళాశాల ఆంధ్రసారస్వత పరిషత్తుయొక్క సంవత్సరాంతపు సమావేశమున ఉపన్యసించిరి. విద్వాన్ దర్భా వేంకట కృష్ణమూర్తి గారధ్యక్షత వహించిరి.

శ్రీ రామకృష్ణయ్యగారి ఉపన్యాసం

"విశ్వవిద్యాలయములలోను, ఉన్నత పాఠశాలలలోను మాతృభాష లేదనవభాషగ చేయుటచేత విద్యార్థినీ విద్యార్థులకు ఆయా భాషలయెడ ఆదరాభిమానములు తగ్గినవి. భాషలన్నింటికీ తల్లి భాషయైన సంస్కృత భాషకు జన్మభూమిలో ఆదరణ తగ్గినది కాని పాశ్చాత్య దేశములలో దీనికి ఎక్కువ ఆదరాభిమానము లున్నవి. మాతృభాషలను విద్యార్థులు చదివేటప్పుడు పండితులు బోధించునపుడు ముఖ్యముగ ఆయాదేశ కాలపరిస్థితులనవృష్టియందుంచుకొనవలెను. కళాశాలా విద్యార్థులు షేక్సుపియర్, కీట్సు, టెన్నిసన్ మొదలగు ఆంగ్లకవుల రచనలు పఠనీయములగ నున్నప్పుడు ఆయాకవుల జీవితములు, ఆనాటి సాంఘిక రాజకీయ మత పరిస్థితులు అటువంటి కవిత్వమును కవి వ్రాయుటకు అతనిని పురికొల్పిన భావములను విమర్శనా దృష్టితో చదివెదరు. కాని ఆంధ్రకవుల రచనలను చదువునప్పుడు మాత్రము యీపద్ధతిని అవలంబించక చూచాయగ "పద్యం అర్థం" అనే పద్ధతిలో చదువుచున్నారు.

"వాఙ్మయము యెప్పటికీ జాతీయజీవితములను సాంఘిక, మత, పరిస్థితులను ప్రతిఫలింపజేయును. అటువంటి సమయమున విద్యార్థులు పండితులూ దీనిని దృష్టిలో ఉంచుకొని పరస్పర సంబంధములతో వ్యాసంగము చేసినయెడల ఆంగ్రజాతీయతను, సంస్కృతిని విజ్ఞానమును అద్దములోని ప్రతిబింబము వలె తెలుగు గ్రంథములలో చూడవచ్చును. అమరావతి, నాగార్జునకొండ మొదలైన స్థలములలోని శిల్పకళా నైపుణ్యములను, ఆనాటి నాగరకతను శిల్పములలో చూచి పాశ్చాత్యులు వైదేశు దిగ్భ్రమ చెందినారు. మనమో? ఎండమావులవంటి పాశ్చాత్యనాగరకతకు లోనై వారి విజ్ఞానమునూ భావములను అలవరించుకొని మన విజ్ఞానమును, సంస్కృతినీ స్మరించుటలేదు. ఏ పాశ్చాత్యపండితుడైనా విమర్శించి, పరిశోధించి, మన సంస్కృతిగూర్చి ప్రస్తుకము ప్రకటించినట్లయిన మనకే ఆశ్చర్యము కలుగుచున్నది.

"మన భాషనుగూర్చి ఒకతూరి సింహావలోకనం చేసినయెడల నన్నయకుపూర్వముకూడా ఆంధ్రభాష ఉన్నదనీ, యక్షగానములు, కుచ్చేలకథలు, శాసనములలోని వ్రాతలు—వీనివలన తెలియుచున్నది. ద్రావిడభాషలయొక్క సంపర్కముచేతను, మతములయొక్క ప్రభావముచేతను భాషమారుతూ ఉండును. నన్నయకు పూర్వము ఉండినభాష అంతా నేడు ముసలమ్మగారలు చెప్పుచున్న పాటలలో ఉన్నది. కాబట్టి విద్యార్థినీ విద్యార్థులు, విద్యాధికులూ ఈ విషయమున అవకాశము లభించినపుడంతయు ఆ సారస్వతమును సేకరించి ఏ సంస్థకో పంపించినయెడల భాషాసేవచేసిన వారయ్యెదరు. బ్రాహ్మణమతోద్ధరణకై భారతాన్నాయమును నన్నయ తెలిగించెను. క్రమక్రమముగ శైవమతోద్ధరులు పోషకులైన రోజులలో పాల్కురికి సోమనాథునివంటివారు అందరికీ సులభముగ అర్థమగు ద్విపదలో "పండితారాధ్యచరిత్ర" "బసవపురాణము" మొదలైన గ్రంథములు వ్రాసిరి. ప్రబంధయుగమునాటికి మఱల భాష, సంస్కృతసమాసములతో రాయలనాటి రసికతను పెల్లడించుచు పెద్దన, రామరాజభూషణుడు, పింగళి సూరనలు బయలు దేరిరి. నేడు పాశ్చాత్య భాషా కవిత్వాదులును, భావములును ఫలితముగ ఆంగ్లమున బయలు దేరి నట్టి "రిసైసాన్సు" సారస్వతము వంటిది మన వాఙ్మయమునకు వచ్చి భావకవిత్వమను పేరుతో చలామణీ అగుచున్నది. గానకళయందు కూడా మనవారు అనుకరణములకు లోనుగాక త్యాగయ్యగారి కీర్తనలను ప్రచారములోనికి తెచ్చిన యడల భావము, భాషా, భక్తి, ముక్తి అన్నియు అలవరచుకోవచ్చు."

పిమ్మట కళాశాల ప్రిన్సిపాలు శ్రీ బి. ఆర్. కుమార్‌గారు శ్రీ రామకృష్ణయ్యగారిని అభినందించుచు ఉపన్యసించిరి. కార్యదర్శి సి. పద్మనాభరెడ్డిగారు అభివందనము లర్పించెను.

మదనపల్లి, ఫిబ్రవరి 20: కళాశాల నాటకసంఘం తర్ఫున సంగీతమున పోటీపరీక్షలో జరిగిన నాగేశభట్, శ్రీనివాసులునాయుడు, పురుషోత్తం, శ్రీమతి ఆర్. రుక్మిణి బహుమానములు పొందినారు. (స్వ. వి.)

రైల్వే రేట్ల హెచ్చింపు అక్రమము, అనవసరము

స్టేటుకౌన్సిలులో అనధికారసభ్యుల తీవ్రవిమర్శ

ప్రభుత్వసభ్యుని సమర్థన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23. స్టేటుకౌన్సిలు సభలో నేడు రైల్వే జడ్జెటుపై చర్చజరిగింది. శ్రీ కస్తూరిబాయి నిర్యాణంవల్ల అర్ధగంటసేపు సభ నిలుపుదల కావటంచేత ప్రశ్నోత్తరాలు లేకుండా పోయినవి.

సర్ ఎ. పి. పాత్రోగారు మొట్టమొదట మాట్లాడుతూ రైల్వేలవల్ల ఎక్కువ లాభాలు పొందుతున్నప్పటికీ ప్రయాణికుల ఛార్జీలను హెచ్చించబోతున్నందుకు విచారించిరి. ప్రభుత్వంవారి వైఖరి బంగారంకోసం గుడ్లనుపెట్టే బాతును చంపిన చందంగా వుంది. మూడవ తరగతి ప్రయాణికుడే రైల్వే ఆదాయానికి ఎక్కువగా తోడ్పడేవారు. రేట్లు హెచ్చించటానికి ప్రభుత్వంవారు లెల్పిన కారణాలు సహేతుకమైనవి కావు. హెచ్చురేట్లు చలామణిని తగ్గింపలేవు. ఒకవేళ రేట్లు హెచ్చింపు తప్పనిసరి అతే నూటికి 12½ వంతులకుపైగా హెచ్చింపరాదు అనిరి.

సర్. శాంతిదాస్ అస్కురన్‌గారు రేట్లు హెచ్చింపును ఖండించారు. ఇండియాలోనే ఇంజనులు వగైరాలను తయారు చేయకుండా వనకటికంటె ఎక్కువ వెచ్చించుచూ విదేశాలనుంచి వీటిని దిగుమతి చేసుకోటాన్ని ఆక్షేపించారు.

సర్ దేవిడు దేవదాసుగారు మాట్లాడుతూ ఈ గోజుల్లో కులాసాకోసం ప్రయాణంచేసే వారెవ్వరూ లేరనీ, తక్కువ తరగతి ప్రయాణికులపై ఈ సుంకం విధించటం దురదృష్టమనీ, స్త్రీపాసులపై ప్రయాణం చేసే రైల్వే వుద్యోగుల సంఖ్య అధికంగా వుంటున్నదనీ, యుద్ధం ఎన్నాడు ముగుస్తుందో ఎవ్వరికీ తెలియదనీ, యుద్ధానంతరం రైల్వేలవల్ల వచ్చే లాభసబ్బు ప్రయాణికుల సౌకర్యార్థం వెచ్చింపబడగలదనే పూచీ ఏమాత్రంలేదనీ సర్ దేవదాసుగారన్నారు.

బాబూ పాలగారు మాట్లాడుతూ రైల్వేరేట్ల హెచ్చింపు దేశంలో జరిగేమొత్తం దోపిలో ఒకభాగమని వర్ణించారు. జనసమ్మర్దాన్ని తగ్గించవలెనంటే మిలిటరీవారికీ, సామాన్యపౌరులకు ప్రత్యేక ప్రత్యేకం రైళ్లు నడిపించడం ఉత్తమమని కలనల్ రహమాన్‌గారన్నారు. ఇది సాధ్యంకాకపోతే మోటారుమార్గాలను వృద్ధిచేయాలన్నారు.

సర్దార్ సోభాసింగ్, హుసేన్ ఇమాం, హాజీ అబ్దుల్ కరీంగార్లు హెచ్చుచేట్లను ఖండించారు.

సర్ కె. శ్రీనివాసమూర్తిగారు రేట్ల హెచ్చింపును సమర్థిస్తూ ఇందువల్ల 8 వ తరగతి ప్రయాణికులకు ఇబ్బంది వుండదనీ, హెచ్చు చెలామణిని తగ్గించటానికి కిది ఉపకరిస్తుందనీ వక్కాణించారు.

ప్రభుత్వసభ్యుని జవాబు

సర్ ఎడ్వర్డు బెంథాలుగారు చర్చకు సమాధాన మిస్తూ దేశంలోనే ఇంజనులను తయారుచేసే టందుకు ప్రభుత్వంవారు తమ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా అమలుపరచటానికి నిశ్చయించి వున్నట్టు తెల్పిరి. 'ఈ విధానం ఇదివరకెన్నడో నిర్ణయించబడిందనీ, త్వరలోనే ఈ యంత్రాలను నిర్మించటానికి సర్వయూ ఆయత్తం చేస్తున్నామనీ చెప్పారు.

ఎక్కువమంది ప్రజలు రైలు ప్రయాణం చేస్తున్నారనటమే దేశంలో ఎక్కువడబ్బు చలామణిలో వుంటున్నదన్నందుకు నిదర్శనం. మూడవ తరగతిలోనే కాదు, పైతరగతుల్లో కూడా రైలు ప్రయాణం అధికమైంది. మిలిటరీవారు ఎక్కువ ప్రయాణం చేయుట ఒక్కటే జనసమ్మర్దానికి హేతువుకాదు.

1942-43 లో సామాన్యప్రజల ప్రయాణాలవల్ల రు 10 కోట్లు హెచ్చురాబడినప్పించింది. మిలిటరీవారివల్ల రు 3 కోట్లు మాత్రమే హెచ్చింది.

యాత్రికుల ప్రయాణాలుకూడా ఈ జనసమ్మర్దానికి కారణం. వీటిని తగ్గించటానికి ప్రయత్నించికూడా లాభం లేకపోయింది. ఈస్టు ఇండియా రైల్వేవారి విచారణవల్ల తేలిందేమనగా:—నూటికి 8 మంది ప్రభుత్వంవారి పనిమీదనూ, 24 రు ఇతర స్వంతి పనులమీదకూ, పదిమంది కుటుంబాలోపరమునూ, 18½ వంతులు యాత్రలు, ఉత్సవముల పనిమీదనూ ప్రయాణం చేసినారనీ, ఇందువల్ల దేశంలో ధనం హెచ్చుగా వున్నట్టు రుజువౌతున్నదనీ, రేట్లు హెచ్చించరాదని సభ్యులు చేసిన విమర్శనలేవీ తమకు సహేతుకంగా కనిపించలేదనీ అన్నారు. పిమ్మట సభ వాయిదావేయబడెను.

కల్లూరి సుబ్బారావుగారి విడుదల

మదరాసు, ఫిబ్రవరి 24:— శ్రీయుత కల్లూరి సుబ్బారావుగారు ఎం. ఎల్. ఎ., సివిల్ డిఫెన్సు ఎట్టి మరకలు లేక విడుదల చేయబడిరి.

ఆంధ్రవిజ్ఞానమహోత్సవములు

పైమహోత్సవముల సందర్భమున రేపు 25 వ తేది సా 6-15, సెంటు మేరీస్ హాలులో యీ క్రింది కార్యక్రమము జరుగును. శ్రీ లక్ష్మీకాంతం (ఖద్దరు), అప్పన్నపంతులు (ప్రియం. వంకటరంగయ్యగారు (బాపెట్ల వెంకట్రావు, శ్రీ పొన్నలగడ్డ సత్యనారాయణగారు ఉపన్యాసములు శ్రీ రజనీకాంతరావుగారి గానము, సి. యస్. టి. విద్యార్థులచే అసంపూర్ణ రామాయణ నాటకప్రదర్శనం.

మదరాసులో సానుభూతి సభలు

మదరాసు, ఫిబ్రవరి 24:— "ఆదర్శనీయమైన అందరిప్రేమకు సరిదైన మహాత్ముని మహాదుద్యమము లన్నింటియందును సహధర్మచారిణియై, దేశస్వాతంత్ర్య సంపాదనమునందు వీరస్వర్గము నధిష్ఠించిన శ్రీమతి కస్తూరిబాయి గాంధి నిర్యాణమునకు యీ సభవారు తమ దుఃఖమును తెల్పుచున్నారు. ఆమెమరణము తమకేకాకుండా దేశమంతటికి తీరనిలోటు నాపాదించుచున్నదని శ్రీ మహాత్మునకు యీ సభవారు తమ సానుభూతిని దెలుపుచున్నారు." అని తీర్మానమును నిన్న సాయంకాలం చెన్నపురి ఆంధ్రమహాసభయందు జరిగిన బహిరంగసభలో శ్రీమతి దుర్గాబాయిగారు ప్రతిపాదించగ ఏకగ్రీవంగా సభ్యులందరు లేచినిలచి ఆమోదించిరి. శ్రీ బులుసు సాంబమూర్తిగారు సభాధ్యక్షత వహించి, నేడు ఆబాలగోపాలం విచారంలో నుండనని చెప్పి, మహాత్మునికి కలిగిన కష్టమునకు సానుభూతి దెలిపిరి.

దుర్గాబాయిగారు ఉపన్యసించుచు, కస్తూరిబాయి ఆదర్శనీయమగు గృహిణియనియు, ఆమెను సజీవముగ నున్న భరతమాతగ మనమంతా ఎంచవచ్చునియు, ఆమెయే, గాంధిగారు బోధించినటువంటి సత్యాగ్రహం యింట్లో ప్రారంభించియుంటే మహాత్ముడు యింత గొప్పవాడు కాకపోనేమో యనిరి. కస్తూరిబాయి అట్లుచేయక అన్నింట భర్తకు చేదోడుగ నుండెనని.

బి. ఎస్. మూర్తిగారు తీర్మానాన్ని బలపరుస్తు, గాంధిగారు తమ కార్యోత్సాహంలో ఆమెను ఒప్పించి పనిచేయించుకోలేనపుడు, అధికారం చెలాయించి తప్పు చేసినపుడు కస్తూరిబాయి తన మృదువగు మంచి మాటలతో అతనికి బోధచేసి తప్పు దిద్దిందనియు, అప్పటినుండి గాంధి ఆమెను ఉపదేశకురాలుగ ఎంచి గౌరవించెననియు చెప్పిరి. అట్టి వీరమాత చనిపోవడం దురదృష్టమనిరి.

విద్యార్థుల సంతాపం

మదరాసు, ఫిబ్రవరి 24:— కస్తూరిబాయి గాంధి చనిపోయిన వార్తననుసరించి మదరాసులో ముస్లిము దుకాణములు తప్ప తక్కినవన్నియు నిన్న మూయబడినవి. సంజీవైన్సు, హిందూస్థానీ, హనుమాను సంజీవైన్సు పత్రికల కార్యాలయములు మూయబడినవి.

క్రిస్టియనుకాలేజి విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రిన్సిపాలు సహా, ఉదయమునే సభచేసి సానుభూతి తీర్మానం గావించిరి. విద్యార్థులు రానందున స్కూలు మూయబడెను.

పచ్చయప్ప, లయోలా, మహమ్మదీయ కాలేజీలందు పెక్కుమంది విద్యార్థులుపోలేదు. ప్రెసిడెన్సీ కాలేజి విద్యార్థులు, దేశీయవైద్య విద్యార్థులు సభచేసి సానుభూతి తీర్మానములు గావించిరి. ఇతర కాలేజీలు పాఠశాలలందు పెక్కుమంది విద్యార్థులు పాఠశాలలకు పోలేదు.

భారత మహిళా సంఘవారు నిన్న సాయంకాలం సభచేసి సానుభూతి తీర్మానం గావించిరి.

శ్రీ కస్తూరిబాయి గాంధి నిర్యాణము

ఆంధ్రదేశమంతటా సంతాపసభలు

గుంటూరు

ఫిబ్రవరి 23:—ఈ దినము గుంటూరుజిల్లా రచయిత సంఘమువారు శ్రీయుత జి. వి. పున్నయ్యశాస్త్రిగారి అధ్యక్షతక్రింద సమావేశమై శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారి అకాల మరణమునకు తమ హృదయపూర్వక సంతాపమును మహాత్మా గాంధిగారికి తెలియజేశారు.

ఈ దినము కీ॥ శే॥ కస్తూరిబాయి గౌరవార్థము, "హిందూకళాశాల" "హైస్కూలు" మూయబడినవి.

ఆంధ్రయూనివర్సిటీ విద్యార్థుల సభ

ఫిబ్రవరి 23:— ఆంధ్రయూనివర్సిటీ విద్యార్థుల యూనియను యాజమాన్యమున కళాశాలలో నేడు 2-20 గం॥ సభ జరిగినది. శ్రీ కస్తూరిబాయిగారి మరణమునకు వగచుచూ, మహాత్ముని దుఃఖములో పాల్గొనుచూ, వినయపూర్వకముగ వారికి సానుభూతిని అందజేయుచు విద్యార్థులు తీర్మానించిరి.

గుడ్లవల్లేరు

ఫిబ్రవరి 23:—యీరోజు ఉదయమునకే కస్తూరీబాయి మరణవార్త చేరింది. నేడు సంతోజు ఐనప్పటికీ వెంటనే గ్రామమంతా పూర్తియైన హర్తాల్ జరిగింది. కిల్లీ కొట్లు, కో-ఆపరేటివ్ స్టోర్సుతో సహా పూర్తి హర్తాల్ జరిపి, అందరూ కస్తూరీబాయిగారి మరణమునకు విచారిస్తూ, ఇది గాంధీగారికేగాక, భారతజాతికి సంభవించిన ఆపదగా భావించి సానుభూతి తెల్పారు.

బందరు

మచిలీపట్నం, ఫిబ్రవరి 24: కస్తూరిబాయి మరణ విచారసూచకంగా నేడు కూరల మార్కెటు తప్ప తక్కిన దుకాణాలు మూతపడ్డాయి. నిన్నరాత్రి బృందావనం టాకీసులో గొప్ప సానుభూతి సభ జరిగింది. సానుభూతి తీర్మానం ఆమోదింపబడింది. విద్యార్థులు నల్ల జండాలతో వూరేగారు. డాక్టరు కంగాగారి అధ్యక్షతను ఆంధ్ర ఇన్‌స్యూరెన్సు హాలులో సభజరిపి సానుభూతి తీర్మానంచేశారు. చర్కాసంఘ కార్యాలయం, హిందూకాలేజీ, హైస్కూలు, ఆంధ్ర ఇన్‌స్యూరెన్సు శాఖలన్నీ మూయబడినవి. (స్వ. వి.)

ఏలూరు

ఏలూరు, ఫిబ్రవరి 24:— శ్రీమతి కస్తూరిబాయి గాంధిగారి మరణమునకై అనుతాప సూచకముగా ఏలూరు ప్రధాన బజారువీధిలోను, యితర చోట్లలోను వర్తకులు అంగళ్లన్నిటి చాలావరకు మూసి హర్తాళము జరిపిరి. అన్ని ఫ్యాక్టరీలు, దూది కర్మాగారాలుకూడా మూయబడెను. ఈ రీతిని మూసిన అంగళ్ల యజమానుల పేర్లను పోలీసులు ఉదయమున వ్రాసుకొనగా కొడంగినందున కొన్ని అంగళ్లవారు భయపడి తమకొట్లను తిరిగి తెరచిరి. ప్రధాన బజారువీధిలో కొన్ని సగము హర్తాళం జరుగుచున్నది. కూరకాయల మార్కెటులో సంపూర్ణ హర్తాళం జరిగెను. (స్వ. వి.)

తెనాలి

ఫిబ్రవరి 24:—కస్తూరిబాయి గాంధి మరణించినదన్న వార్త తెలియగనే పట్టణమంతయు విచారమున మునిగిపోయినది. దుకాణములు, ఫ్యాక్టరీలు తాలూకా హైస్కూలు మొదలైనవి మూయబడి సంపూర్ణ హర్తాల్ చేయబడినది.

చిత్తూరు

కస్తూరిబాయి స్మారకచిహ్నంగా 23 వ తేదీని ఇచటి దుకాణములన్నియు మూయబడినవి.

మదరాసు దక్షిణభారత హిందీ ప్రచార సభ పనివారు 23 మధ్యాహ్నం సమావేశమై కస్తూరిబాయి మరణమునకు విచారము తెలుపుచూ ఒక తీర్మానం గావించిరి. మధ్యాహ్నం నుంచి కార్యాలయం మూయబడినది.

కాకినాడ పురపాలక సంఘసభ

వాయిదా

కాకినాడ, ఫిబ్రవరి 24:— కాకినాడ పురపాలకసంఘంవారు శ్రీ కస్తూరిబాయి మరణమునకు అత్యంత విషాదాన్ని ప్రకటిస్తూ, వారి స్మారకచిహ్నంగా నేటి సభా కార్యక్

ప్రతి గృహిణీ ఒక సీసా కొనియుంచుకోవాలి

దగ్గునకు పుచ్చుపట్టే ప్రమాదకరం. దగ్గు మొదలు పెట్టగనే, అనవాలలో చికిత్సారంభించుము. ఇదే తెలివిగల పని. దగ్గునప్పుడు తక్షణమే ఏమి చేయాలని సందేహించవలసిన అవసరం లేదు.

దానికి జవాబు

టసనాల్

మార్టిన్ అండ్ హారిస్ లిమిటెడ్., కలకత్తా.

★ For everything with a Cough in it.

Take TUSSANOL Cough Syrup

T2

ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి" Telegrams: "Santha" Trichinopoly.

ఒరిజినల్

శాంతా వజ్రములు

మిక్కిలి ప్రకాశమైనవి

రిజిస్టర్డు నెం. 61228 రు

రిజిస్టర్డు నెం. 61228 రు

కమ్మల్ సైజు కమలం 1-కి రు. 1-8-0 చేసరిసైజు కమలం 1-కి రు. 1-4-0

కమ్మల్ సైజు రాయల్ స్టార్ వజ్రములు చేసరిసైజు

కమలం 1-కి రు. 1-4 కమలం 1-కి రు. 1

రాళ్లుపెట్టిన నగలు ఆర్డర్లు బట్టి చేసి ఇవ్వబడును. బయటూరు ఆర్డర్లు వెంటనే గమనింపబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలు నాయుడు,

షరాఫు వ్యాపారం, పెద్దబజారువీధి, తిరుచినాపల్లి.



Chargola Valley

Tea Estates Ltd.

GARDEN - RATABARI, SYLHET.

సర్వాంగాభివృద్ధిగాంచుచున్న కంపెనీ. "టీ" యిదివరకే బాగు మార్కెటులో వెలామణి అవుతున్నది. వాటాలను జారీ చేయుటకు సెంట్రల్ గవర్నమెంటువారి అంగీకారము బడయనైనది. ఈ కంపెనీకి ప్లాంటేషను, ఎనుముతకోటా-మేనేజరుగారికి బంగళా-ఆఫీసులు-కూలీలకు గుడిశెలు-స్టీమర్, రైల్వేస్టేషనులు సమీపములో వుండటంచే యెక్కువ మతి సౌకర్యాలు వున్నవి. దీనికితోడు కంపెనీకి గొప్ప వారింజతోట, ఫాక్టరీప్రాపర్టీలు కలవు. వాటాల మూలధనము 1944 మార్చి 15-వ తేదీతో ముగియును. తరువాత వాటాలు అంగీకరింపబడవు.

వివరములకు :

మేనేజింగ్ ఏజంటు,

బి. ముఖర్జీ, బి. ఏ.,

31, ఆపర్ సర్కులర్ రోడు, కలకత్తా.

Phone PK 2681. Wires : 'Rainbow'

CV MP1 -4

శతవర్షపురాతి కాదివేద్యామున్న తరతరాలనుండి ప్రసిద్ధి గాంచిన మహౌషధము

సమస్త సుఖవ్యాధులకు రామబాణౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరావు వైద్యశాల,
తాడిపత్రి, తూర్పుగోదావరి.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

కాళహస్తి

ఈ ఏడాదికూడా శివరాత్రి మహోత్సవం అత్యంత జయప్రదంగా జరిగింది.

పెనుగుదురుపాడు

తెనాలితాలూకా పెనుగుదురు పాడు గ్రామంలో శ్రీ చెన్న మల్లేశ్వర గ్రంథాలయ పునరుద్ధరణ శ్రీ ఈదర వెంకట్రావు గారు 20 వ తేదీ జరిపినారు.

నారాయణవరం

గత 17 వ తేదీరాత్రి యేర్పేడుస్వాముల వారు శ్రీ బాలానందస్వామి ఇనుటకువచ్చిరి. కళిగరం వాస్తవ్యులు డాక్టర్ బి. నారాయణస్వామిగారు వారికి స్వాగతమిచ్చిరి.

తిరుపతి

21 వ తేదీన చిత్తూరు నెల్లూరు జిల్లాల తాలూకా యుద్ధప్రచారకుల త్రేయినింగు తరగతులను చిత్తూరుజిల్లా కలెక్టర్ వెస్టు లేక్‌గారు ఇనట ప్రారంభించిరి.

తాడేపల్లిగూడెం

స్థానిక అసిస్టెంటు కన్జర్వేటరుగా పనిచేయుచున్న తోట ధనపతిరావు నాయుడుగారి గృహమునందు 14 వ తేదీ సాయిబాబా జన్మదినోత్సవం జరుపబడింది.

గుంటూరు

కవిసార్వభౌమ కాళిదాసు జయంతి ఆంధ్ర క్రైస్తవకళాశాల ప్రాచ్య పరిశోధనా యాజమాన్యమున 21 వ తేది జరుపబడెను. జిల్లాజడ్జిగారు పి. రామకృష్ణన్‌గారు అధ్యక్షతవహించిరి.

ఆలూరు

బళ్లారిజిల్లా ఆలూరులో 20 వ తేదీన డా॥ భా॥ హిందీప్రచారసభవారి పరీక్షలు జరిగినవి. వాటి సాయంకాలం ప్రమాణపత్ర వితరణోత్సవం డి. సదాశివరెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. ఇదివరలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టములు ప్రసాదింపబడినవి.

మడకశిర

20 వ తేదీన స్థానిక ఆర్యవైశ్య యువజనసంఘ కార్యనిర్వాహకవర్గం సమావేశమై రైలుచార్జీలు పెంచుటకు తమ అసమ్మతిని తెలియచేస్తూ తీర్మానించినారు. ఆర్. యస్. పండిట్‌గారి మరణమునకు తమవిచారమును వెలిబుచ్చుచూ మరోతీర్మానం చేసిరి.

రామచంద్రపురం

రామచంద్రపురం తాలూకా పామర్రు ఫిర్కా రైతు ప్రచారకవరం గంగవరం, అమ్మజూరు, పామర్రు, పేకి, కపిశేశ్వరపురం గ్రామాల్లో అఖిలభారత రైతు మహాసభను గూర్చి ప్రచారంచేస్తూ రు 204/ లు విరాళాలు వసూలు చేసిరి.

తెనాలి

స్థానిక సబ్ మేజస్ట్రేటు వీరగంగం ఆదిశేషయ్యగారు గుంటూరుకు బదిలీకాబడిరి. రేపల్లెలో సబ్ మేజస్ట్రేటుగా వుంటూవున్న జ్వాలా నరసింహంగారు తెనాలి సబ్ మేజస్ట్రేటుగా వచ్చిరి. వీరిరువురి గౌరవార్థం తెనాలి బెంచికోర్టువారు 20 వ తేదీ అభ్యాసారవిం దొసగిరి.

తాడిపత్రి

ఈ నెల 20 వ తేదీనుంచి ఈ మునిసిపాలిటీలో ఆహారధాన్యం రేషనింగు అమలులోకి వచ్చింది. పురమందు సహకార భండారువారు 7 డిపోలను స్థాపించినారు. ఆహారధాన్యముల ఎనుమతి, దిగుమతుల విషయమై అధికారులు అధికశ్రద్ధవహించి గమనించుచున్నారు.

రేపల్లె

ఈ నెల 20 వ తేదీ అర్ధరాత్రి ఇచ్చటికివచ్చి అఖిలభారత రైతుమహాసభకు విరాళములను వసూలుచేసిరి.

కవిత్వమూ - చిత్రకళలూ

శ్రీ కాళీకృష్ణాచార్యులవారి ఉపన్యాసము

బందరు, ఫిబ్రవరి 20:—

శ్రీ శ్రీ అవధాని కవిసార్వభౌమ కాళీకృష్ణాచార్యులవారు ఇచ్చటి హిందూకళాశాలలోని ఆంధ్రభాషాభివర్ధినీ సభ వార్షికోత్సవసందర్భమున నిన్నటిరోజు అధ్యక్షతవహించుచు, "కవిత్వమూ-చిత్రకళలు" అను అంశమునుగూర్చి మృదుమధురమగు మహోపన్యాసమును సల్పిరి. శ్రీ పువ్వాడ శేషగిరిరావుగారు వారిఇటీవల రచనలలోని కొన్ని పద్యములను వినిపించిరి.

ఆచార్యులవారు కవిత్వమునురించి ముచ్చటించుచు, కవితయనునది ఛందోబద్ధముగానే యుండవలెననుమాట తాము ఒప్పుకొనమనిరి. కవితయందు రసమే ప్రధానము. అదియే కవితకు హృదయము. అట్లే సంగీతమునకును రసమే జీవము. కవి యెప్పుడును ప్రకృతిమాతకు సహజశిశువు కాని పెంపుడు బిడ్డకాదు. ఎరువు తెచ్చుకొన్నసొమ్ములతో కవితాసృష్టి జరుగజేరదు. పిమ్మట, ఆచార్యులవారు సంస్కృతభాషాప్రాశస్త్యమును గూర్చి ఉపన్యసించిరి.

"మతత్రయము"

శ్రీ ఆచార్యులవారు నిన్నటిరోజు శ్రీ ఆంజనేయస్వామి ఆలయమున గొడుగుపేటలో మతత్రయసిద్ధాంతములనుగూర్చి విపులముగ నుపన్యసించిరి. (స్వ. వి)

వేదవతికి ఆనకట్ట

రైతుల విజ్ఞప్తి

బళ్లారి, ఫిబ్రవరి 21:—

వేదవతి నదికి, భైరవాణి తిప్పదగ్గర ఆనకట్టకట్టిన ఎడల, 50,000 ఎకరముల భూమి నీటిసాగు క్రిందికివచ్చి, రాయలసీమలో పంటలకొరతను కొంతవరకు తీర్చునని, అచ్చొత్తుపబడిన విజ్ఞాపనను, రాయదుర్గంతాలూకా రైతులు మదరాసు గవర్నరుగారికి సమర్పించిరి.

వేదవతి మైసూరులో పుట్టి, బళ్లారిలో ప్రవహించుచూ, అనంతపురమునకు ఎల్లగా నున్నది. వర్షాకాలములో యీనదిలో నీరప్రవాహమై ప్రస్తుతము సరుసయోగముగా నున్నది. భైరవాణి తిప్పదగ్గ, నదీతీరము కర్కశమైన రాతిప్రదేశముగుటచేత, డ్యాము కట్టుటకు సైతికముగా అనుకూలమైనది. కావున, యుద్ధకాలమైనను, ఖర్చులు తక్కువగనే యుండునని రైతుల విజ్ఞాపన.

జేష్ఠోద్ధారక నాగేశ్వర పశుప్రదర్శనం

తెనాలి, ఫిబ్రవరి 21 :—

తెనాలి సత్యన్నారాయణటాకీసుహాలులో శ్రీ ఆలపాటి వెంకటరామయ్యగారి అధ్యక్షతను నిన్నటి మధ్యాహ్నం పై ప్రదర్శన కమిటీ సాధారణ సభ్యులసమావేశం జరిగింది. శే. కమిటీ సభ్యులు కొత్రగడ్డ రామయ్య, కాకుమాను వెంకయ్య, మాదల వెంకటరామయ్యగార్ల మరణమునకు చింతించుచు వారి కుటుంబాలకు తమ సానుభూతి జ్ఞాపకం. తరువాత 21 మందిని మేనేజింగ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. మేనేజింగు కమిటీ సభ్యులు సమావేశమై ఈ క్రిందివారిని కార్యనిర్వాహక సభ్యులుగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు: శ్రీ వానిరెడ్డి శివలింగప్రసాద్, ఉపాధ్యక్షులు: శ్రీ వడ్లమూడి కోటయ్య చౌదరి బి ఏ, బి. యల్. ప్రధాన కార్యదర్శి శ్రీ నన్నపనేని వెంకటరావు, కోశాధికారి శ్రీ వేజుండ్ల రాఘవయ్య చౌదరి, సభ్యులు: ఈదర సుబ్బయ్య, ఆలపాటి వెంకటరామయ్య, రావి చిన నరసయ్యగార్లు. సబ్ కమిటీలు పందిరి నిర్మాణ కమిటి: పందిరి రక్షక కమిటి. పందుల కమిటి, పశువుల అందాల నిర్ణయ కమిటి, వాలంటియరు కమిటి, వస్తుపరిశీలన కమిటి మొదలగు కమిటీలకు సభ్యులను ఎన్నుకున్నారు. (స్వ. వి.)

జూదరులకు జరిమానాలు

తెనాలి, ఫిబ్రవరి 21:—

తెనాలి మారిసుపేటలో ఒక యింటిలో జూదరులు పబ్బుపెట్టి జూదమాడుచుండగా తెనాలి డిప్యూటీ మాజిస్ట్రేటు రంగారెడ్డి యస్. రామనంద్రరావు (సర్కిల్ ఇన్‌స్పెక్టరు)గార్లు తమసిబ్బందితో వెళ్లి జూదరులను దెబ్బతో పట్టుకొనిరి. తెనాలి సబ్ మేజస్ట్రేటుగారు జ్వాలా నరసింహంగారు ఒక్కొక్కరికి 20-0-0 ల చొప్పున జరిమానాలు విధించారు. (స్వ. వి.)

పిశాచ పవన్నం

స్థానిక మునిసిపాలిటీ 1 వ వార్డులో వాసి రిజర్వుపంపీలు జరగి భా॥ అయితే 29, మార్చి 1, 2 తేదులలో నామినేషన్లు అంగీకరింపబడును. 4 వ తేదీన స్క్రూటినీ. 27 వ తేదీ ఎన్నికలు జరుగునవని కమిషనర్ వాసుదేవనాయుడుగారు ప్రకటించినారు.

రేపల్లె

బాలాత్రిపురసుందరి దేవస్థాన అధ్యక్షులు యేమన్ సమావేశం 2 తేదీ ఉదయం విద్యాధికారి ఎ. చి. త్యాగరాజన్‌గారి అధ్యక్షతను జరిగింది. తలితండ్రులు బాలబాలికల విద్యావిషయమై వహించవలసిన శ్రద్ధ, ఉపాధ్యాయుల భాగ్యతలగురించి ఉపన్యసించిరి.

నంద్యాలలో రేషనింగ్

నంద్యాల, ఫిబ్రవరి 18:

ఈపురమందు ఆహారధాన్య రేషనింగు చట్టబద్ధముగా యీనెలాఖరునుండి అమలు జేయబడునని తెలియుచున్నది. అందులకు కలకూరు రేషను కార్డులను పురమందలి కుటుంబములకు రేషనింగు ఆఫీసువారు గ్రామరేషను పంచుచున్నారు. సివిల్ సప్లయి సిల్వాటి కంట్రోలరు యగు రావు బహదూరు శ్రీ వి. హనుమంతరావుగారు సోమవారంరోజున యిచటికి తెంచి రేషనింగు ఏర్పాట్లను తనిఖీజేసిరి.

ఆంధ్ర సర్వస్వము

కొన్ని పరిస్థితులవల్ల, ఆంధ్ర సర్వస్వము వెల రు. 8 నుంచి రు. 10 హెచ్చింపవలసివచ్చెను.

విశాలాంధ్ర పబ్లిషర్సు,

5, హేబీసుర్ రోడ్డు,

రాయపేట - మదరాసు.

పోటీ పందెములు

కృష్ణాజిల్లా గవర్నమెంటు ఆటలపోటీపందెములు, బందరు 1944

దరఖాస్తులు పంపుకొనుటకు

ముగింపు తేదీ 3-3-44. పోటీలు మొదలు 8-3-44. పోటీలో మునిసిపాలిటీల ప్రజలు, స్కూలు విద్యార్థులు తప్ప ఈ జిల్లాలోని వారందరు పాల్గొనవచ్చును. పోటీలు (1) చెదురుడు (7 గురు) (2) బాడ్‌మింటన్ (5 గురు) (3) 100 గజముల పరుగు (4) బంతి దూరము విసరుటలో జరుగును. ఇవి బందరులో జిల్లా కలెక్టరుగారి సమక్షమున జరుగును. పోటీకి ప్రవేశ రుసుము ఏమియు లేదు. ఈ పోటీలలో ఆధరున గెల్చువారికి ఒక్కొక్కరికి షుమారు రు 10/-విలువ గల మెండికప్పులు ఆధరున ట్రోఫీ పోవువారికి ఒక్కొక్కరికి షుమారు రు 6/-విలువ గల మెండికప్పులు యివ్వబడును. దరఖాస్తులు ఈ క్రింది యెడ్రసునకు పంపుకొనవలెను.

వి. రామకృష్ణయ్య,

రూరల్ రిక్రియేషన్ ఆఫీసరు,

గొడుగుపేట, బందరు.

టెండరు

కడప మునిసిపాలిటీ, కడప.

దిగువ తెలిపిన కడప మునిసిపాలిటి

పారములలో 1944-45 సం॥నకు, రుసుములు వసూలు చేసికొనే హక్కు 1944 మార్చి 6-వ తేదీ పగలు 9-30 గం॥ల మొదలు సా॥ 6 గం॥ల వరకున్ను అవసరమైనచో దరిమిలా రోజులలోను, మునిసిపల్ ఆఫీసువద్ద, కడప మునిసిపాలిటీ కమీషనరు వారిచే బహిరంగ వేలములో అమ్మబడును.

1. మార్కెట్లు (2) వధశాలలు (3) 2 కాస్టు స్టాండ్లు (4) బస్ స్టాండు (5) అనెమ్యాలోని చెట్ల అనుభవము (6) మాసపేట బోల్‌గేట్ పెడ్డు.

2. కడప మునిసిపాలిటి కమీషనరుగారు 1944-45 లో దిగువ తెలిపిన కంట్రాక్టులకు మునిసిపల్ ఆఫీసువద్ద, 1944 మార్చి 6-వ తేదీ సా॥ 3 గం॥ల వరకు, సీలుచేసిన టెండర్లు తీసికొనుదురు.

1 కడప మునిసిపాలిటి కన్సర్వెన్సీ పనులకు ఎడ్లను సప్లయిచేయుట. (2) 1944-45 సం॥నకు అచ్చుపనులు.

నోటు:—పరు వేలముల యొక్కయు, టెండరుల యొక్కయు, నిబంధనలు గల పూర్తి వివరముల నోటిఫికేషను దిగువ సంతకముచేసినవారి వద్దనుండి తీసుకొనవచ్చును.

కడప మునిసిపాలిటి, 15-2-44. } ఏ. వెంకటరావు, కమీషనరు.

వేలము నోటీసు

హిందూపురము మునిసిపాలిటీ

ఇందుమూలముగా తెలియపరచడమేమనగా,

1944-45 సం॥నకు 1-4-44 తేదీనుండి రోడ్డుమార్జినులపైన ఫీరు వసూలు చేయు హక్కు మునిసిపల్ మార్కెట్లలోను, ప్లాట్‌ఫారములలోను, బస్సుస్టాండు, కాస్టు స్టాండులపైగల పాటలో ఫీరు వసూలు చేయుహక్కును, పాండ్రపు అంగిస్తు, కాయగూర్ల అంగిస్తు, పండ్లుపూలపై అంగిస్తు మరియు వాటిని అడ్డగుయిచ్చువిషయమై వస్తువులను 1-3-44 తేది హిందూపురము మునిసిపల్ ఆఫీసులో ఉదయము 11 గం॥లనుండి బహిరంగ వేలములు వేయబడును.

1944-45 సం॥నకు యీక్రింది అనుభవములకు టెండర్లు పంపుకొనుచున్నాము. కొటేషను పరములు నిబంధనలు ఆఫీసునుండి తెలుసుకోవచ్చును.

1. ప్రైవేటాయిల్ నుసెయూ, పదార్థాన్నములకు మునిసిపల్ షాపులతోఅటెత్తి.

2. స్ట్రీటింగ్ కంట్రాక్టు.

3 ట్రైనింగ్ పశు ఖానా కంట్రాక్టు.

హిందూపురం 20-2-44 } ఎడి. బషీర్ అహమ్మద్. టి.ఏ: కమీషనరు.

వంటచెరుకుకూపులు, సరుగుడుతోటలు వేలం

శ్రీ విజయనగరంయస్టేటు అడవులలోని సుమారు 2,200 యకరములు వంటచెరుకు కూపులున్ను, 110 యకరములు సరుగుడుతోటలున్ను ఈక్రింద సమాయుచేసిన ప్రకారం ఆ కూపులు ఆదాయ మార్గములలో వేలం వేయబడును. అయితా 1-4-1944 మొదలు 31-3-1945 తేదీ వరకు. తక్కిన వివరములు విజయనగరం యస్టేటు ఫారెస్టు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

రేంజి పేరిటగూడ	వేలం వేయు స్థలము	తేదీ వేళ
1. శృంగవరపుకోట రేంజిలోని పేరిటగూడ	పెద్దవార బంగళావద్ద	3-3-44 మ॥ 3 గం॥
2. డిటో విజయనగరం రేంజి	విజయనగరం కోటలో	6-3-44 డిటో
	విశాఖపట్నంతాణాఆఫీసువద్ద	11-3-44 మ॥ 2 గం॥
3. డిటో గజపతినగరం రేంజి	గజపతినగరంతాణా ఆఫీసు	7-3-44 మ॥ 3 గం॥
4. డిటో అనకాపల్లి రేంజి	అనకాపల్లి తాణాఆఫీసువద్ద	13-3-44 డిటో
5. డిటో జలంతా రేంజి	పోంపేట తాణాఆఫీసువద్ద	18-3-44 డిటో

కె. యన్. అనంతరామన్, ఎస్టేటు కలెక్టరు.

ముద్దులొలుకు, ముఖారవిందము

మీరు యెన్నడును బడయజాలని గొప్ప ఆస్తి, ముద్దులొలుకు ముఖారవిందము.

వేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే సిసలైన సబ్బు. వేపనూనె చర్మమునకు అమూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బును వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసనల్

కలకత్తా కెమికల్



ఇండియాలో చిత్తలకు కూలీలుబాలు లేయుర్కరంగాదు. వాటివల్ల ఒలేదనాలు, అతిశీతం, టెపాయిడ్ జ్వరాలు. కనుక్కైక 'జ్ఞాళ్ళ'లో మీ చిత్తను పోయింది, రక్షించుకోండి. దాని పరిశుద్ధత, నాణ్యాలు యెప్పుడు మారదు. తాలిలో నిలమిక్ 'డి' లోహము కలియడంచేత కేవలం చనుబాలలాగే వుండును.

మీ బిడ్డ సౌఖ్యానికి సన్‌షైన్ గ్లాక్సో

SUNSHINE

మంచి సోర్లన్నిట్లోను దొరుకుతుంది.

GL

శిశుసంరక్షణవిషయం గురించిన పుస్తకము 4 అణాల స్టాంపులకు పంపబడును. పేరు, అడ్రసు రిజిస్టరు అక్షరములతో దిగువ చోటికి వ్రాయుడు. బోవ్. జే. ఫ్రాక్టర్ అండ్ కో, లిమిటెడ్., పోస్టుబాక్సు నెం. 202, బొంబాయి.

'పి. ఎస్. జి.' పంపులు



అన్నిపనులకు ఉపయోగించు శ్రేష్ఠమైన పంపులు. వేలకొలది 'పి. ఎస్. జి.' పంపులు దేశవాడకము ఉపయోగింపబడుచున్నవి. వివరములకు :—

పి. ఎస్. జి. అండ్ సన్స్ చారిటి యిండస్ట్రియల్ యిన్‌స్టిట్యూట్, కోయంబత్తూరు.

భీమాకు

న్యూ ఏషియాటిక్

వారితో సంప్రదించుము

జీవితము, మోటారు, అగ్ని, నౌకా వగైరా

భీమాలు చేయబడును.

జీవిత భీమా వ్యాపారపరిమాణము

1934 రు. 15,00,000

1938 రు. 41,71,000

1942 రు. 60,00,000

1943 ఒక కోటి పైగా

న్యూ ఏషియాటిక్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ,

లిమిటెడ్.

హెడ్ ఆఫీసు: న్యూ ఢిల్లీ. | మద్రాసు బ్రాంచి: 289, లింగిచెట్టి వీధి, జి. టి., మద్రాసు. | జీవిత బీమాలకు: తోలేటి రామారావు, హైదరాబాదు.

ఉచితం! ఉచితం!! ఉచితం!!!

అమెరికన్ రకమైన పిస్టలు మాదిరిగా ఆగుచున్న ఆటోమెటిక్ రివాల్వర్లు యిక్కడ తయారు చేయబడుచున్నవి. ఈ పిస్టలు బరువు షూటరు 15 ఔన్సులు. 10" పొడవు. దొంగలు, మృగములకు తప్పక భయము కలిగించును.

దీనితోపాటు శ్రేష్ఠమైనకత్తెరలు, ఆయిలు, 25 నుండి 3 శుల్లల న్యూగోల్డు, కెంకు బొంబాయి ఫ్యాషను న్యూగోల్డు ఉంగరాలు, ఒక రహస్యపు ఫోటో కెట్టు, వివరములు ఉచితముగా పంపబడును. మాదికి 15 అణాల స్టాంపులు పంపుము.

Sole Agents: 5(2-56)

AMERICAN PISTOL CO.,

(A. P.) HALQA No. 22. AMRITSAR. (Pb.)

క్రిక్కిరిసిన ప్రేక్షకులకు మూడు వారములు ప్రదర్శింపబడి నాల్గవవారము విజయ యాత్రకు సుంపంజ వేయుచున్నది.

24-2-44 గురువారం నుండి **సాగర్ టాకీస్** శుక్ర, శని, ఆదివారాలలో రోజుకు 3 ఆటలు

మ॥ 2-45; సా॥ 6-15; రా॥ 9-30 గం॥లకు ఇతరరోజులలో రోజుకు 2 ఆటలు



"ఇంతవరకు తయారైన యే చిత్రం కూడ రామరాజ్యకు సమానముగా తూగలేదు"

వార్తాపత్రికలు ప్రజలు ఏకగ్రీవముగా వెలిపుచ్చిన అభిప్రాయమిది.

ఆదర్శనీయమైన రాజును ఆదర్శనీయమైన రాజ్యమును ప్రత్యక్షముగా వెండితెరపై వెక్కించిన

ప్రకాశ్ వారి

రామరాజ్య

(లేక లవకుశ)

నటించినది

శోభనసమర్థ, ప్రేం అదిబ్, జీవాంత్, బద్రిప్రసాద్, యశ్వంత్, మధుసూదన్.

డైరెక్టరు:—విజయ భట్. | ఆర్టు డైరెక్టరు:—కాను దేశాయి.

బెంగుళూరు సాగర్‌లో 4-వ వారము నడుచుచున్నది.

హైదరాబాద్ (సర్కార్) పాలెస్‌లో 7-వ వారం.

ఎవర్‌గ్రీన్ వారి విడుదల

ఉత్తేజకరమైన 2-వ వారము. ★ **స్టార్ టాకీస్** ★ నిత్య 2 ఆటలు

శని, ఆదివారాలలో మ॥ 6-30 గం॥లకు రా॥ 9-30

ఫిబ్రవరి 25 శుక్రవారం నుండి

సినిమాచరిత్రలో ఎంతో ప్రసిద్ధి గన్నదగు యుద్ధ చిత్రము

రాజ్ కమల్ కళామందిర్ వారి

శకుంతల

నటించినది

జయశ్రీ - చంద్రమోహన్

ప్రేక్షకులు ... ఆదరించుచున్నారు.



గుణమేచెప్పగలదు

కుముదు

స్త్రీల కుసుమ ఋతుబద్ధము ఋతుశూల వ్యాధులకు కుముదు

వర్మా కెమికల్ వర్క్స్ లిమిటెడ్ ఖమ్మం, ఆంధ్ర రాష్ట్రము

ఏ వయసులో నైనా అజీర్ణము కడుపులోని అన్ని జిబ్బులకు నిరపాయకరమైనది

HEWLETT'S

హ్యూలెట్స్ మిక్చర్

70 యేండ్లకుపైగా పేరొందినది.



4 ఔన్సులు 10 ఔన్సులు సీసాలలో దొరకును.

కిమిస్టులందరిద్దరు బజారులలోను దొరకును

25-2-44 శుక్రవారంనుండి

సెలెక్టులో

శని, ఆదివారాలలో రోజుకు 3 ఆటలు

యితరరోజులలో 2 ఆటలు

సా॥ 6-15; రా॥ 9-30 గంటలకు

ముగ్గురు సుప్రసిద్ధ నటులు

మధురి, మోతీలాల్ రాంపురుల్

మనోరంజకముగా నటించిన

రంజిత్ వారి

ఇక్రార్

వైస్రాయి గారు

మధురలో స్వాగతం

మధుర, ఫిబ్రవరి 23:—

వైస్రాయి వేలూరుప్రభువు, మదరాసు గవర్నరుగార్లు పరివారముతో యీవాళ ఉదయం ప్రత్యేక విమానంలో వచ్చిరి. కలెక్టరు యితరఉద్యోగస్థులు వారికి స్వాగతమిచ్చిరి.

వైస్రాయిగారు అరవిపురం అనుగ్రామానికి వెళ్లి దక్షిణ ఇండియా గ్రామజీవనమును స్వయముగా తెలుసుకొనిరి. తరువాత రేవనింగు ఆఫీసుల్లో సుకారదంపతులు మున్నగు వారిని దర్శించి కొందరు పుత్రప్రముఖులకు, ఉద్యోగులకు సంప్రతింపు లొసగిరి.

వైస్రాయిగారు పసుములైలో జీ. యం. డోక్‌గారితో విందారగించిరి. మధుర, రామ్నాడు, తిరునల్వేలి, తంజావూరు, త్రిచినాపల్లి కలెక్టరులు వైస్రాయి గారితో మాట్లాడిన తరువాత, మదరాసు గవర్నరుగారితో సంప్రదించిరి.

మద్రాసు రేవనింగు ఆఫీసులు చూచుట

మదరాసు, ఫిబ్రవరి 23:—

వైస్రాయి వారసులు ప్రభువుగారు, గవర్నరుతో కలసి నుదరాసులో, కేంద్ర రేవనింగు ఆఫీసు, కొన్ని దుకాణములను సోమవారం సాయంకాలం చూచిరి. సివిలు సప్లయిసు కమిషనరు స్కాటు బ్రాహ్మణగారు, కంట్రోలరు గ్రబ్బుగారు, డిప్టి కంట్రోలరు శేషనాయకంగారు వారికి స్వాగత మొసంగి ఎవిధశాఖల యేర్పాటులను తెలియజేసిరి. తరువాత రంజో బీచిలోని నున్న బియ్యం గిడ్డంగులు, పూనమల్లి హైరోడులో నున్న నవ సర్కిలు రేవనింగు ఆఫీసు, శ్రీ వెంకటేశ్వర స్టాండర్డు వస్త్రాలయం, కొన్ని కర్రలు, బియ్యం రేవనింగు దుకాణముల చూచిరి. వైస్రాయిగారు స్వయంగా అరసందు కర్రలు తూపించి అవి ఎంత అరుదనియూ, ఒకకొండపైనున్న బియ్యం యూనిటులు కొలత ఎంత యనునో తమ మంచు తూచమూపమని కోరిరి. కర్రల దుకాణదారునకు ఎంత లాభము వచ్చునని అడుగగ, టన్నుకి 1 రూపాయ, నెలకు 35 రూపాయలు వచ్చునని చెప్పిరి.

సాయంకాలం 6 గంటలకు ఐలండ్ మైదానమునందు ఎ. ఆర్. పి. సివిలు డిఫెన్సు సర్వీసుల పరేడు జరిగెను. వరుసగ నిలిచియున్న వాలంటరీదళము పోయి ప్రసంగించి తరువాత వేదికదగ్గరకు వచ్చి ఎ. ఆర్. పి. దళములన్నిటిని కలుకొనెను.

నిన్నను వైస్రాయిగారు కోయంబత్తూరు పోయిరి.

లేడీ వేవెల్

మదరాసు, ఫిబ్రవరి 23:—

వైస్రాయిసతి లేడీ వేవెల్ గారు యీవాళ ఉదయం మదరాసులో మేరీరాణి కళాశాలను ఇతర విద్యాసంస్థలను దర్శించిరి.

వైస్రాయిసతి మొన్న జనరలు ఆస్పత్రి, నిన్నను స్త్రీల ఎ. ఆర్. పి. కేంద్రము, సెంటుజాను అంబులెన్సు సైన్. ఎం. ఎస్. ప్రేం న్యాయమ్మ కళాశాల మున్నగు సంస్థలను, రాయపురం ఆస్పత్రిని చూచెను.

కోయంబతూరులో వైస్రాయిగారు ఉద్యోగులనే గాక, సర్ ఆర్. కె. షణ్ముగంశెట్టి, ఇ. వి. రామస్వామినాయకర్ గార్లకుగూడ దర్శన మొసగిరి.

మదరాసులో వైస్రాయిగారు మొన్న సర్ ఎ. టి. రాజను, సర్ జెరోమ్ కన్, సర్ సి. రామలింగారెడ్డి, కుమారరాజా ముత్తయ్య చెట్టి, అబ్దుల్ హమీదుఖాన్, కృష్ణన్ హార్వి, ది. బ. వి. పణ్ణుగం, మదర్ వ్యాస్, ఆసంహాజీ మహమ్మదు నేటుగార్లకు దర్శన మొసంగిరి.

ఇటలీయుద్ధం:

ఆంటియోవద్ద మరొక జర్మను సన్నాహం

శత్రువులపై తీవ్ర మిత్రవిమానదాడి

ఆల్జీర్సు, ఫిబ్రవరి 23:—

ఆంటియో సముద్రతీరమువద్ద జర్మను సైనిక స్థావరములవద్ద మోటారు బారిలు హఠాత్తుగా ఎక్కువగా ఉండి దీనిని బట్టి చూడగా జర్మనుసేనలు మూడోపర్యాయం పెద్ద యెత్తుదాడి సాగించి ఆంటియోవద్దనున్న మిత్రసేనలను పూర్తిగా అచటినుండి సముద్రంలోనికి తరిమివేయవలెనే సంకల్పంతో కొత్త సన్నాహములను చేయుచున్నట్లుగా కన్పించుచున్నది. నిన్న పగటిదినం అమెరికన్ల నూతన జర్మను టాంకులతో యెదురుదాడి జరిపిరి. నిన్న మిత్రవిమానాలు ఆంటియో సముద్రతీరంవద్ద శత్రుసైనిక మకాములపై తరుచు మన్న మోటారు శకటశ్రేణులపై తీవ్రంగా బాంబులను వేసెను. శత్రు విమానాలతో పోరాటములు జరిగెను. 50 శత్రువిమానాలు ధ్వంసమైనవి. కాని మిత్రవిమానాలు 15 మాత్రమే నష్టమైనవి.

బ్రిటిషు అష్టమసైన్య రంగములో ఒక దాడిలో భారతీయసైనికులు 10 మంది ఆకస్మికంగా గస్తీ సంచారం చేయుచుండగా 10 మంది జర్మను సైనికులు యెదురు తిరిగి పోరాడకుండా లొంగిపోయిరి.

రష్యాయుద్ధం:

లట్వియావైపు రష్యను పురోగమనం

స్టాలినుకు చర్చిలు సందేశం

లండన్, ఫిబ్రవరి 23:—

లట్వియా రాజ్య సరిహద్దులను చేరుటకై రష్యనుసేన వేగంగా ముందుజపేయుచున్నది. 'నేడు రష్యనుసేన డ్నో అను పెద్ద రైల్వే జంక్షనుకు కనుచూపుమేరలో నున్నది. దానిని దాటితే స్కోవుకు రష్యను సేన చేరగలదు. యిచటి యుద్ధరంగం 70 మైళ్లదూరం విస్తరించియుంది. ఈ రష్యను సేన కోనునుండి గుంపుకుపోవుచున్నది. కోనునుండి బయలు దేరిముందుకు పోవుచున్న యీ రష్యనుసేన నిన్న జర్మనులను 20 మైళ్ల దూరం వెనుకకు తరిమివేసింది. డ్నో-వోవోపోకోలింకి రైలుమార్గమునకు 28 మైళ్ల దూరంలో రష్యనుసేన ఇప్పుడున్నది. కాని డ్నో రైల్వే జంక్షనుకు 6 మైళ్లదూరంలో నే రష్యను సేన ఉన్నది. స్కోవు నగరానికి చేరువలో ఉన్నటువంటి పెద్ద దుర్గమస్థానమును స్టార్గీ క్రాస్నీ అను పట్టణము రష్యను వశమైనది. ఇది స్కోవు రైలుమార్గమునకు 40 మైళ్ల దూరంలోఉంది. డ్నో అనుపట్టణం స్కోవుకు కూర్చునగా 60 మైళ్ళదూరంలో ఉంది.

రష్యా దక్షిణభాగంలో క్రివాయిరోగ్ నగరమును విడిచి జర్మనులు చాలాధీభల్సంగా వెల్లా చెదరై పారిపోతున్నారు. క్రివాయిరోగ్ వీధులన్నియు జర్మను సైనిక శవములతో కుప్పలుతిప్పలుగా కప్పబడియున్నవి. ఆయుధసామగ్రి యావత్తు విడిచిపోయినారు.

స్టాలినుకు చర్చిలు సందేశం

సోవియటు రష్యను సైన్యము నెలకొల్పబడి 26 సం॥ లైనది. నేడు 26 వ వార్షికోత్సవం. ఈ సందర్భంలో స్టాలినును అభినందించుచు రష్యను విజయమును అభినందించుచు బ్రిటిషుప్రధాని చర్చిలుగారొక సందేశమును పంపిరి.

స్టాలిను నేడు తన సోవియటు సైన్యానికొక సందేశమును ప్రకటించెను. మిత్రమండలి రాజ్యాలలో అయికమత్యమును చెడగొట్టవలెననే సంకల్పంతో కొన్ని విద్వేషబీజములను నాటవలెనని హిట్లరు ప్రయత్నించెను. కాని యీ ప్రయత్నములు కొనసాగనీరవు. మనము శత్రువుయొక్క వైశిక బలమును విస్మరించి యుండరాదు. చాలా మెలకువతో వ్యవహరించాలి, అని స్టాలిను ప్రకటించెను.

మదరాసు రేడియో

25-2-1944 శుక్రవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ. 8-30 మ. 2-10 సుందరిలంది మ. 1-0 స్త్రీలకై తెలుగులో ప్రసారం. 1-40; 3-0 రికార్డులు. సా. 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం. 5-30 వి.యస్. పార్థసారథి అయ్యంగారు (గోటువాద్యం) 6-40 జంత్రసమ్మేళనం. 7-10 ఏ. కే. నాగయ్య నాయుడు (మురళి) 7-45 తీరని అన్వేషణ - షుధోషాన్వేషణ (తెలుగుప్రసంగం) 8-0 వి. యువ్. పార్థసారథి అయ్యంగారు (గోటువాద్యం) రా. 10-0 ఏ. కే. నాగయ్యనాయుడు (మురళి)

మదరాసు 2. ఉ. 7-40; మ. 2-5 తెలుగు వార్తలు. సా. 6-40 రసరంగిణి 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం. రా. 9-30 తెలుగులో- భక్త రామదాసు హరికథ - యస్. లక్ష్మీనరసమ్మ.

26-2-1944 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ. 8-30 వీణ్ణప్పరావు (క్లారియనెట్) మ. 1-40; 3-0 రికార్డులు. 2-10 వేదుగోపాలరెడ్డి (ముఖవీణ) సా. 5-30 ఆర్. రామచంద్రన్. 7-0 వి. యస్ వాణం. 7-45 మునిరి సుబ్రహ్మణ్య అయ్యరు. రా. 10-0 వి. యస్. రాజం.

మదరాసు 2. ఉ. 7-40; మ. 2-5 తెలుగు వార్తలు. సా. 6-40 విశ్వరాగిగీతములు 7-0 పురాణగాయక ప్రాముఖ్యత (తెలుగు ప్రసంగం) 7-10 తెలుగులో గ్రామీయులకై ప్రసారం,

---

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 24:—

వేరుశెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిద్దలూరు) క్రాస్తరకం మెడియం పప్పు రు. దీనికి ఆపిసురకం 71-10 0 టు 72-8-0 వేరుశెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలంది) 1 కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్సుదారుల్లో నవా 173-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1 కి 19-6-9: కొబ్బరికాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0: కొబ్బరి రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ). ఎక్సుపెల్లరు పక్క ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 న రకం 208-0-0.

పత్తెరి: కాన్పురు 48-3-3. 49-8-3.

బంగారు. వెండి: నవరసు 1-కి (దోపు రకం) రు. 49-3-0: నవరసు 1 కి (చిల్లరధర) 49-4-0: పెట్లా బంగారు తులం 71-5-0: గోల్డు మోహరు 1 కి 70-14-0: సీమవెండి తులము 100 కి (రెడి) 126-0-0: తులంవెండి 1 కి 1-4-6.

ధాన్యపు ధరలు: పంచదారు పెసలు 215 32-14-3: పంచదారు పెసపప్పు 215 37-4-3: పెసలు 205 పౌ॥ 32-0-9: ఉద్దులు 225 పౌ॥ 32-8-3.

ఫిల్లిపిను అంశాలు బ్లాకేడుపుట

స్టాక్‌హోం, ఫిబ్రవరి 24:—

ఫిల్లిపినులవంటివారు "బ్లాకు" అవుటు చేయవలసినదని, ఫిల్లిపిను మార్షల్ మానర్‌హీం గారు ఉత్తరువు చేసిరి.

స్టాక్‌హోంపై వేయబడిన బాంబులు రష్యాలో తయారైనవని, విచారణలో దృష్టపడినవి. ఈ విషయముపై సోవియటు ప్రభుత్వానికి అభినందన పత్రము పంపబడునని స్వీడిషు ప్రభుత్వాధికారులు తెలియజేసిరి.

కూనపరాజు వీర్రాజు గారికి 6 మాసములు కఠినశిక్ష

కేలంగి, ఫిబ్రవరి 24:—

పోలీసు కాపుకక్షులు కూనపరాజు వీర్రాజుగారు స్వతంత్ర దినోత్సవ రోజున పోడూరు గ్రామంలో స్వతంత్ర దినోత్సవ జరిపినందుకు పాకాకొల్లు పోలీసువారిచే అరెస్టు చేయబడి నిన్నటి రోజున నర్సాపురం జాయింటు మేజిస్ట్రేటువారిచే లేణాసు మకాములో విచారింపబడి 6 మాసములు కఠిన శిక్ష విధింపబడెను. కొద్ది రోజులలో ఆతిపురం జైలుకు తీసుకొని వెళ్ళెదరు. వీరికి సి, క్లాసు ఒడగెరి. స్వ. వి.

న్యూయార్కు స్టాక్ మార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 23:—

న్యూయార్కు స్టాక్: మార్చి 20-80/20-80; మే 20-38/20-38: జూలై 19-86/19-86; అక్టోబరు 19-37/19-37: డిసెంబరు 19-19/19-19; జనవరి 19-12/19-12 మిడ్లింగ్ పూజ 21-46 మార్చి (గరిష్టధర) 20-91 (కనిష్టధర) 20-90

మేనెల పాయిదా ధరలు

నేటి ప్రారంభం సెం 20-48

నేటి ముగింపు సెం 20-38

నాయకత్వము!



జీవామృతము

ఏ విషయంలో గాని నాయకత్వము సంపాదించుట గాని లేక నిలబెట్టుకొనుట గాని సులభముగాదు. బలవర్ధకౌషధములలో పండిత డి. గోపాలాచార్లవారి జీవామృతము నాయకత్వము వహించియున్నది. ఏలనగ అది జీవనసంకల్పరసముల పరిశోధన ఫలితముగ తయారుచేయబడినది. శరీరము, మెదడు, నరములు బలపరచుటలోను, బలహీనత, జీవశక్తిక్షీణత మొదలగు స్థితిని పోగొట్టుటలోను దానికి సాటిలేదు. అది శరీరమున కంపనక్రియాశక్తిని నిత్యము.

ఆయుర్వేదాశ్రమము

79, గోపతి నారాయణస్వామిచెట్టి రోడ్, త్యాగరాయనగర్, మద్రాసు.

[అందరు కెమిస్టులవద్దను దొరకును]

అమె ఆరోగ్యమే మీ సౌఖ్యము!

మీ భార్యకు సమస్త స్త్రీ వ్యాధులను నివారించే ఉత్తమ ఆరోగ్య పోషక రసాయనం శాంతి అశోక యిచ్చి ఆమె ఆరోగ్యాన్ని కాపాడుతున్నారా? శాంతి అశోకలో దానిలోని రసాయన వస్తువులకు లోటు అనేక శతాబ్దాలనుంచీ స్త్రీ వ్యాధులను పోగొట్టడానికి ఉపయోగింపబడుతూ వున్న దేశీయ ఓషధి అశోక చేరివున్నది

శాంతి అశోక

ఉత్తమ గర్భాశయ రోగనివారిణి

శాంతి కుటీరం

తణుకు - పశ్చిమ గోదావరి జిల్లా.

సోల్ ఏజెంట్లు:- శ్రీ కృష్ణా జనరల్ స్టోర్స్, తణుకు.

SAK.8.TG

- కళ్లను శుభ్రపరచును.
- దృష్టిని గుణపరచును.
- కన్నుల రోపుపుకు తగ్గించును.
- తలనొప్పి మాన్పును.

కీసా రు. 2-7-0. పో. టా. 543, బొంబాయి.

సాల్ యిండియా సోల్ ఏజెంట్లు:

బ్రైటన్ & అండ్ కో., 117, అప్పాయిప్పిన్, మద్రాసు.



వసంత కుసుమాకరము

మధుమేహము, రాతిపోటులు, జీర్ణసంబంధవ్యాధులు, ఉక్కపట్టు, నరముల బలహీనత, అతిమూత్రము, తెల్లకుసుమవ్యాధులకు, చాలగ పనిచేయును. మా ఔషధము, పాశ్చాత్యదేశములయందు బాగుగ ప్రఖ్యాతి గాంచినది.

1 తులము రు. 20-0-0. కేటలాగు, సలహా ఉచితము.

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

ఎక్స్‌పెల్లరుతో నడూనమైనది

కొబ్బరి నూనె! కొబ్బరి నూనె!! కొబ్బరి నూనె!!!

నమ్మండి మెడ్రాస్ ... రకం మా ఆయిలు 12 గంటలలో ... తీయబడు ... నుండి గాని ఆయిల్ యింజను నుండి గాని 10 ... పనిచేయును. కొయ్యగానుబలో ... మొదలైన నూనెలు ... దీనితో ... ఎక్కువ మేలయినదిగా ... కాదని నమ్మి. మా కొబ్బరి యంత్రములు ... పనిచేయుచున్నవి.

పూర్తి వివరములకు, జాబితాకు వ్రాయుడు. 1 b (2-91)

GURU NANAK KOHLU FACTORY,

QUEENS ROAD, AMRITSAR.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7 Thambu Chetty Street, G.T. Madras.